ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
శనివారం 12, నవంబర్ 2022 16 పేజీలు



2లో...

## ఈ నెలాఖరు వరకు పోడు భూముల సర్వే పూర్తి చేయాలి

- రాష్ట్ర స్త్రీ,శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

# సింగరేణి సీఎస్ఆర్ నిధుల జాడేదీ..?



ఖర్చు చేశారా... కాజేశారా..!

వచ్చేది ఎక్కువ... ఖర్చు చేసేది తక్కువ...

అధికారుల జేబులకు చేరుకున్న సీఎస్సార్ ఫండ్స్

లెక్కలు చూస్తే కళ్లు విస్తు పోవాల్సిందే

2లో..

కొత్తగూడెం, ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు, గ్రామాల అభివృద్ధికి, ప్రజల అభ్యున్నతి కోసం సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులు చేపడుతుంది. అయితే ఈ నిధులు ఖర్చు వివరాలను అధికారులు లెక్కలేసి చూపిస్తున్నప్పటికీ అందులో అధికారులు కొర్రీలు పెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వచ్చే నిధులు ఎక్కువే ఉన్నా కానీ అధికారులు మాత్రం ఖర్చు చేసేది తక్కువగానే ఉంటోంది. ఇప్పటి వరకు సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.2210,22,9025, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.2477,67,19,398,



సింగరేణి సంస్థ ఖర్చుల వివరాలు...

| సంవత్సరం | సీఎస్ఆర్ కింద ఖర్చు చేసిన మొత్తం |
|---|---|
| 2014-15 | రూ.14,66,68,322 |
| 2015-16 | రూ.25,99,71,222 |
| 2016-17 | రూ.25,29,36,000 |
| 2017-18 | రూ.34,34,95,640 |
| 2018-19 | రూ.21,04,40,444 |
| 2019-20 | రూ.39,20,64,422 |
| 2020-21 | రూ.60,46,53,045 |
| మొత్తం | రూ.2210,22,9025 |



2లో..

## ఏళ్లుగా తప్పని.. ఎదురుచూపులు

ప్రభాతవార్త, ఖమ్మం : పంచాయతీ ఎన్నికలకు ముందు సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ఆయా గ్రామపంచాయతీల అభివృద్ధికి 15 లక్షల రూపాయలు నిధులు నజరానాగా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు ప్రకటించింది. ఎన్నికలకు నాయకులు వెళ్లే కన్నా ఏకగ్రీవ గ్రామాలు చేసుకుంటే బాగుపడతాయని రాజకీయ నాయకులు, గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి జిల్లాలో పంచాయతీల్లో ఏకగ్రీవంగా పాలకవర్గాలను ఎన్నుకున్నారు.




ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వ నిధులు రూ.10 లక్షలు, సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే నిధులు నుంచి మరో రూ.5 లక్షలు మొత్తం రూ.15 లక్షల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.కానీ ఆ హామీ ఇప్పటి వరకూ అమలుకు నోచుకోలేదు.

## పోడు భూమి సర్వేలో రగడ

-ఇరువర్గాల మధ్య తోపులాట

-ఆగిపోయిన సర్వే


8లో...



## నరేంద్ర మోడీ రైతు పక్షపాతి

-రైతు వ్యతిరేకి కేసీఆర్

-రైతే రాజు అనే నినాదంతో అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం

-భద్రాద్రి రాముడి సాక్షిగా కేసీఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెపుతాం

-కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

2లో...

## మట్టి మాఫియా

-ఖాళీస్థలం కనిపిస్తే తవ్వకాలు షురూ

-ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు ఉండవ్, డ్రైవర్లకు లైసెన్సులు ఉండవ్


16లో...



## సింగరేణి సీఎస్ఆర్ నిధుల జాడేది..?

(మొదటి పేజీ తరువాయి..)

కాలుష్య నియంత్ర నిధులు రూ.4886.91 (మూలధనం నుంచి), రూ.2589.01 (రెవెన్యూ ఆదాయం నుంచి లక్షల్లో)... ఖర్చు చేశామని అధికారులు చెప్తున్నారు. అదే విధంగా కరోనా సమయంలో 17 లక్షల మాస్కులు, ఆర్మీ ర్యాలీ పేరుతో ఇంకో రూ.17 లక్షలను అధికారులు నొక్కేసారని జగమెరిగిన సత్యమని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్తగూడెం జిల్లాలో సీఎస్ఆర్ కింద రూ.288 కోట్లు ఖర్చు చేసేశారు. అయితే వాస్తవంగా కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ఇంకోలా ఉంది. 2014 నుంచి 2021 వరకు సింగరేణి తెలంగాణ వ్యాప్తంగా ఖర్చు చేసినట్లు చెప్తున్నా రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్, జయశంకర్, మంచిర్యాల, పెద్దపల్లి, ఆసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సింగరేణి బొగ్గు తవ్వకం చేపడుతుంది. చుట్టు ఉన్న ఆవాస ప్రాంతాలు కాల్యుం ఉద్గారాల, దుమ్ము ధూళితో ఆరోగ్యం, జీవరాశి మనుగడపై తీవ్ర ప్రభావం చూపటం సర్వ సాధారణం. ఆరోగ్యంతో పాటు ఉన్నా కొద్ది పాటు రోడ్లు గుంతల మయంగా మారడం ప్రజలు ఆందోళన చేయడం రోజు చూస్తూనే ఉన్నాం. అయినా పిరికెడు మట్టి కూడా పోయని సింగరేణి అధికారులు పరిశ్రమల సామాజిక బాధ్యత చట్టం నిధులు బాధిత గ్రామాల్లో ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు చెప్తున్నారు కానీ వాటి జాడెక్కడ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డీఎంఎఫ్ 2014 నిధులు ఖచ్చితంగా కేటాయించి, అభివృద్ధి చేయాల్సి ఉండగా ఆ నిధులకు చైర్మన్‌గా కలెక్టర్లు వ్యవహరించాల్సి ఏ ఉండగా ఎక్కడ ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు కనపడటం లేదని, లెక్కలు చూస్తే కళ్లు విస్తు పోవాల్సి ందేనని పలువురు చెప్తున్నారు. అయితే విడుదలయ్యే నిధులన్నీ ఖర్చు అవుతున్నాయా లేదా అని పర్యవేక్షించాల్సిన అధికారులు ఏమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. సింగరేణిలో జరుగుతున్న సీఎస్ఆర్ నిధుల దందా గురించి అందరికీ తెలిసినా ఎవరూ నోరు మెదపడం లేదు. అధికారుల జేబులకు ఈ నిధులు చేరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అయితే సీఎస్ఆర్ నిధుల లెక్కలు చూస్తే మాత్రం కళ్లు విస్తుపోవాల్సిందే అవుతుంది. లాభాల్లో 5 శాతం ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి, కానీ క్షేత్రస్థాయిలో వేరేలా ఉంది. కనీసం పల్లె వైపు సింగరేణి అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

**- భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా సింగరేణి సీఎస్ఆర్ ఖర్చులు....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సింగరేణి సీఎస్ఆర్ ఖర్చుల వివరాలిలా ఉన్నాయి.. 2014-15లో నున్న, 2015-16లో రూ.3,74,18,000, 2016-17లో రూ.1,87,11,000, 201718లో రూ.3,02,75,840, 2018-19లో రూ.20,052, 624, 2019-20లో రూ.150,53,4000, 2020-21లో రూ.31,87,1364 మొత్తం కలిపి రూ.288,862,828 ఖర్చు చేసినట్లు లెక్కలు చూపుతున్నారు.

**- మణుగూరులో డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధుల ఖర్చు వివరాలిలా ఉన్నాయి...**

బీటీపీఎస్ పవర్ ప్లాంట్ నిర్మాణ వ్యయం రూ.936.92 కోట్లు

సీఎస్ఆర్ బడ్జెట్ రయ. 29.04 కోట్లు

ఈ నిధులు పవర్‌ప్లాంట్‌కు ఆనుకొని 10-15 కిలో మీటర్లు పరిధిలో కాలుష్య ప్రభావిత గ్రామాల్లో ఇప్పటికి ఖర్చు చేయాల్సి ఉంది. 2014 నుంచి 2021 వరకు జిల్లా వ్యాప్తంగా రూ.288 కోట్లు ఖర్చు చేశారు. 2015-2016లో మణుగూరులో రోడ్లు - రూ.50,00,000, బండారిగూడెంలో టాయిలెట్స్ కోసం రూ.60 వేలు మొత్తం కలిపి రూ.56,00,000. 2016-17 సంవత్సరంలో మణుగూరులో కరెంట్ సౌకర్యం కోసం రూ.10,66,000, 2017-18లో మణుగూరు కొత్తమల్లెపల్లి, అయోధ్యనగర్‌లో కరెంట్ సౌకర్యం కోసం రూ.1,23,840, మణుగూరు గాంధీనగర్‌లో రోడ్లు రూ.64,34,000, గాంధీనగర్‌లో సేఈసీ రోడ్లు రూ.6,66,000, మణుగూరు రోడ్డు, డ్రైనేజ్ కోసం రూ.18,00,000, జూనియర్ కాలేజీలో అభివృద్ధి పనులకు రూ.10,00,000 మొత్తం కలిపి రూ.10,023,840. 2018-19లో గాంధీనగర్‌లో ఫ్లూడ్ రూ.2 లక్షలు, ఇగ్గడిగూడెం సీసీ రోడ్లు రూ.1,30,000, బండారిగూడెంలో టాయిలెట్స్‌కు రూ.1,17,000 కలిపి మొత్తం రూ.4,47,000. 2019-20లో మణుగూరు ట్రీగార్డ్స్ కోసం రూ.15,00,000, ఐటీఐ గ్రీనరి కోసం రూ.1,00,000, మణుగూరు కోర్టు పెన్సింగ్ కోసం రూ.5,00,000, పినపాక పబ్లిక్ టాయిలెట్స్‌కు రూ.5,00,000, మణుగూరు సీసీ రోడ్లు రూ.1,91,00,000 కలిపి మొత్తం రూ.2,17,00,000 ఖర్చు చేశారు. 2020-21లో పినపాక కోవిడ్ 19 కోసం రూ.91,811, మణుగూరు కోవిడ్ 19 కోసం రూ.లక్ష, మణుగూరు బుగ్గవాగు, ఖమ్మం తోగు రోడ్డు, డ్రైనేజ్ కోసం రూ.13 లక్షలు, మణుగూరులో మాస్కులు రూ.3,45,000, ఫ్లూడ్ కెనాల్ కట్టవాగు రూ.5 లక్షలు కలిపి మొత్తం రూ.14,036,811 ఖర్చు చేశారు. 2014 నుంచి 2021 వరకు కలిపి మొత్తం ఇప్పటి వరకు రూ.512,873,651 ఖర్చు అయిందని అధికారులు లెక్కలు చూపుతున్నారు. కోవిడ్ 19కి రూ.1741.364లో 2020-21లో ప్రజలకు ఖర్చు చేశారు.

**- సీఎస్ఆర్ పర్యవేక్షణ బాధ్యత జిల్లా బాస్‌దే...**

సంస్థ సొంతంగా సంస్థ పెట్టకూడదు. మార్చి నాటికి ఖర్చు చేయాలి. ప్రతీ పరిశ్రమ వార్షిక ఆదాయం ప్రకటించాలి. సమత జడ్జిమెంట్ 1997 ప్రకారం బొగ్గు గనులు 20 శాతం ఖర్చు చేయాలని తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. పరిశ్రమల చట్టం 2013 సెక్షన్ 135లో పరిశ్రమ సామాజిక బాధ్యత చట్ట బద్ధ నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే సీఎసనఆర్ నిధులు సక్రమంగా ఖర్చు అవుతుందా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత మాత్రం జిల్లా బాస్‌కే చెందుతుంది. అయితే అధికారులు సీఎస్ఆర్ నిధులను ఖర్చు చేశారా.. కాజేశారా అనే అనుమానాలు రేకెత్తుతున్న తరుణంలో జిల్లా బాస్ దీనిపై దృష్టి సారించాలని, సీఎస్ఆర్ నిధులు పక్కదారి పట్టకుండా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ఏళ్లుగా తప్పని ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రోత్సాహక నగదును గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడంతో పాటు సమస్యలను గ్రామ ప్రజలు పరిష్కరించుకోవచ్చని ఏకగ్రీవ సర్పంచులు ఆశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగాయి. ఇప్పటి వరకు నజరానా నిధులు గ్రామపంచాయతీలకు అందకపోవడంతో పాలకవర్గాలకు నిరాశే మిగిలింది. కొత్తగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలకు మూడేళ్లు గడిచింది. ప్రోత్సాహకాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. గతంలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ. 7 లక్షల రూపాయల ప్రోత్సాహకం మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ మొత్తాన్ని పెంచడంతో సర్పంచులు వార్డు సభ్యులు ఎప్పుడు విడుదల చేస్తారని నిరీక్షిస్తున్నారు.

**నిధులు లేక కుంటుపడుతున్న అభివృద్ధి...:**

పంచాయతీలలో నిధులు లేక గ్రామాల్లో పనులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా పంచాయతీల్లో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజాప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ బిల్లులు, పారిశుద్య కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ ఈఎంఐ ప్రతినెలా చెల్లించేందుకు సైతం నిధులు లేవని అంటున్నారు.

**చెట్ల కిందనే సమావేశాలు...:**

గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా మారాయి. కాలువలు లేక మురుగునీరు రహదారుల పైకి చేరుతుంది. త్రాగునీరు పూర్తిస్థాయిలో అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకవర్గాలు ఏర్పాటు చేసుకునే సమావేశాలకు వేదికలు కరువయ్యాయి. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేక చెట్ల కిందనే సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రోత్సాహక నిధులు వెంటనే అందిస్తే గ్రామాల రూపురేఖలు మార్చవచ్చని ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తున్నారు.



## నరేంద్ర మోడీ రైతు పక్ష పాతి

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్థానిక రాఘవనిలయంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న కిసాన్ మోర్చా రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు శుక్రవారం ముఖ్యఅతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటే తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం వాటిని రైతులకు అందకుండా అడ్డుకుంటున్నదని ఆయన అన్నారు. అనేక సంవత్సరాలుగా మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని వేల కోట్లు వెచ్చించి రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చి జాతికి అంకితం చేస్తుంటే అభివృద్ధి వ్యతిరేక శక్తులు చిల్లర రాజకీయం చేస్తున్నాయని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినా మోదీ ప్రభుత్వం సబ్సీడీని పెంచి ధరలను నియంత్రించిన ఘనత మోడీదేనని శ్రీధర్‌రెడ్డి అన్నారు. మరొక ప్రక్క కేసీఆర్ లక్ష రూపాయల వ్యవసాయ రుణ మాఫీ హామీ మాట తప్పి రైతు ద్రోహిగా మిగిలారన్నారు. మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పంటల భీమా యోజన తెలంగాణ రైతులకు అందకుండా అన్యాయం చేస్తున్నాడని అన్నారు. ధరణి పోర్టల్ పేరుతో రైతులకు రెవెన్యూ చిక్కులు సృష్టించి కేసీఆర్ ప్రభుత్వం రైతులను వేదిస్తున్నారని అన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో శిక్షణ శిబిరంలో రైతు వ్యతిరేక విధానాలపై పరిష్కారం కోసం మేధో మథనంతో పాటు కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ చేసామన్నారు. కేసీఆర్ మాట తప్పిన హామీలపై, కిసాన్ మోర్చా మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రైతుల పక్షాన కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, పాపయ్య గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి, అంజన్న యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిడి కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు చిలుకూరు రమేష్, గోవర్దన్ గౌడ్, నరసింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర పదాది కారులు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరు వరకు పోడు భూముల సర్వే పూర్తి చేయాలి

**ఖమ్మం, నవంబర్ 11 ప్రభాతవార్త:**

నవంబర్ నెలాఖరు వరకు పోడు భూముల సర్వే పూర్తి చేసి, గ్రామ సభలు, డివిజన్ సభలు, జిల్లా సభలు పూర్తి చేయాలని రాష్ట్ర స్త్రీ,శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోడు భూముల సర్వే, ధరణి దరఖాస్తులు తదితర అంశాలపై రాష్ట్ర సీఎస్ సోమేశ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు,ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోడు భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాని, ఎక్కడ ఎలాంటటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల సందేహాలు నివృతి చేస్తూ కట్టుదిట్టంగా సర్వే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నెల మొదటివారంలో అర్హులైన వారికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారని, నెలాఖరు వరకు పోడు భూముల సర్వే,గ్రామ, డివిజన్, జిల్లా స్థాయి సభల నిర్వహణ పూర్తి చేయాలని మంత్రి అన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితులలో నూతన అటవీ భూముల ఆక్రమణకు అనుమతించరాదని, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. భవిష్యత్‌లో అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుడా గ్రామ సభల్లో తీర్మానం చేయాలని మంత్రి తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు భూ సర్వే పనులు, గ్రామ సభ నిర్వహణ పూర్తి కావాలని, దీని కోసం రాష్ట్ర సీఎస్, అటవీ ఉన్నతాధికారులు అవసరమైన అన్ని రకాల హాయ సహకారాలు అందిస్తారని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లాలో వచ్చి 18295 దరఖాస్తులు, 42,409.11 ఎకరాలలో హక్కులు కొరకు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 2398 దరఖాస్తులు పరిశీలించినట్లు ఆయన అన్నారు. నవంబర్ 20 నాటికి సర్వే పూర్తికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ అటవీశాఖ, పోలీస్ శాఖ అధికారులతో అవగాహన కల్పిస్తున్నట్లు, నూతన అటవీ ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,అదనపు డిసిపి డాక్టర్ శబరీష్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణానాయక్,ఆర్డీవో సూర్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 'ఆయిల్‌బంక్‌లో ఘరానా మోసం ' వార్తా కథనానికి యాజమాన్యం బెదిరింపులు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : 'ఆయిల్‌బంక్‌లో ఘరానా మోసం ' వార్తా కథనానికి ఉన్నత స్థాయి అధికారులు స్పందించి, బంక్ యాజమాన్యాన్ని మందలించినట్లు తెలిసింది. ఈ వార్తపై అక్కసు పెంచుకున్న బంక్ యాజమాన్యం ' వార్త ' కు ఫోన్ ద్వారా బెదిరింపులు చేశారు. వాస్తవానికి బంక్‌లో తప్పు జరిగిన మాట యధార్థమని ఒప్పుకుంటూనే " మోసాలు చేసే వారిని వదిలిపెట్టి నిజాయితీగా ఉన్నవారిపై వార్తలు రాస్తారా...? మీరు ఎవరితో నైనా కలిసి మాపై అవినీతి మరకలు అంటిస్తున్నారా...? అసలు నీ ఐడి కార్డు చూపించు. ఏమి చేస్తానో చేసి చూపిస్తా " నంటూ ఫోన్‌కాల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. గురువారం ఉదయం 7గంటల 47 నిమిషాల సమయంలో ఆయిల్ బంక్ యజమాని తీవ్ర కంఠంతో బెదిరింపులకు దిగారు.


ఆయిల్‌బంక్‌లో ఘరానా మోస

అవసరమైతే సిసి పుటేజ్‌లు చూస్తానని, వాటిలో తన బంక్ లో ఎటువంటి తప్పులు జరగలేదని రుజువైతే గనుక నీ సంగతి ఏమిటో తేలుస్తానంటూ పాత్రికేయుడిని బెదిరించాడు. అసలు తనబంక్ లో మోసం జరగలేదని తొలుత బుకాయించిన యజమాని, ఆ తర్వాత వాగ్వివాదంలో తప్పు జరిగితే మాత్రం ఎందుకు వార్తలు రాశారంటూ గుస్సు మన్నారు. మోసపోయిన వినియోగదారుడే నేరుగా విలేకరుల దృష్టికి సమస్యను తీసుకురావడం వల్లనే వార్త రాశామని, తమరిని వివరణ అడిగితే రాసినా పర్వాలేదులే అన్నారు కధా అని పాత్రికేయుడు వారించగా, నేను అలా అనలేదు అంటూ బుకాయించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ఎల్లప్పుడూ ముందుండే వార్త పత్రికను పలువురు బాధితులు అభినందించారు. వాస్తవమైన వార్తలను అందించడంలో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ముందుకు దూసుకెళుతున్న వార్తా కథనాలపై కొందరు ప్రజా ప్రతినిధులు ప్రశంసలు తెలిపారు. తప్పు చేసిన వారిని నిలదీయగల సత్తా ఉన్నప్పుడే జర్నలిజం విలువలు కాపాడగలుగుతామని పలువురు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అమృతమ్మ ఆశయాల సాధనకు ఉద్యమించాలి: తమ్మినేని

నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త: ఏటుకూరి అమృతమ్మ ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు ఏటుకూరి అమృతమ్మ ప్రధమ వర్ధంతి సభ జరిగింది. తొలుత ఏటుకూరి అమృతమ్మ చిత్రపటంకు తమ్మినేని వీరభద్రం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన



ప్రసంగించారు. ఆతర్వాత ఇటీవల రాజేశ్వరపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆకుతోట అనంతలక్ష్మి మృతిని పురస్కరించుకుని మృతురాలు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు, గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, s కేవి రామిరెడ్డి, మండల నాయకులు రచ్చా నర్సింహారావు, బెల్లం లక్ష్మీ, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపారావు, రాసాల కనకయ్య, బండి రామ్మూర్తి, కేవిచారీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టిక్కెట్ ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

### మండలంలో పర్యటించిన శ్రీవాణి

ఆళ్లపల్లి ప్రభాతవార్త: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమంటూ పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెటు ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేయటానికి సిద్ధమని పోలుబోయిన శ్రీవాణి అన్నారు. శుక్రవారం ఆమె మర్కోడు, కిచ్చనపల్లి, సుద్దరేవు, లొద్దిగూడెం, జాకారం, నడిమిగూడెం, బోడాయికుంట, రాఘవపురం, సంధి బంధం వివిధ గ్రామాలలో కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన పథకాలు గుర్తు చేస్తూ కాంగ్రెస్ పరిపాలనలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి పోడు భూమిపట్టాలిచ్చామని సిసి రోడ్లు ఇందిరమ్మ కాలనీలు అనేక రుణమాఫీ ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ ఇలాంటి ఎన్నో పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసి ఇచ్చామని మళ్లీ వచ్చే ఎన్నికల్లో మంచి అభ్యర్థులను గుర్తించి గెలిపించుకోవాలని రానున్న ఎన్నికల్లో మళ్లీ



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని ఊరు ఊరునా గ్రామ గ్రామాన ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీని తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, సమత్, బట్టుపల్లి మాజీ సర్పంచ్, కరకగూడెం పినపాక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, గట్ల శ్రీను, మంజాల సాయిబాబా, మర్కోడు మాజీ ఎంపీటీసీ పడిగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ ఆళ్ళపల్లి మండల నాయకులు పాయం చందు, పాయం నరసింహారావు, గంగరాజు, గోగ్గిల నారాయణ, పాయం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలను తొలగించి రామాలయ భూములు దేవస్థానానికి అప్పజెప్పాలి

### -ఉభయ రాష్ట్ర అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ నేతృత్వంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టాలను డిమాండ్ చేస్తూ సెయింటాన్స్ స్కూల్ వద్ద దమ్మక్కగూడెంలో కేంద్ర ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యాలయం నందు దీక్షలు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ .. గత కొన్ని సంవత్సరాలుగా ఆదివాసీ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వలన గిరిజనేతరులు దేవస్థానంలోని కొంతమంది అదికారుల అండదండలతో పరిహారం కానీ, కౌలు కానీ చెల్లించకుండా ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. అంతేకాక అధికార పార్టీ ప్రతినిధులు అక్రమ కట్టడాలకి పాల్పడుతూ వందల ఎకరాలు ఆక్రమించుకుని లక్షల కోట్ల క్రయవిక్రయ వ్యాపారం చేయడం, దేవస్థానం అబివృద్ధి పనులు కూడా జరగకుండా దౌర్జన్యంగా అడ్డుకోవడం జరుగుతుందని, ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని 2008 నుండి దేవస్థానం భూముల పరిరక్షణ పోరాటం సాగిస్తున్నామని, గిరిజనేతరులను దేవస్థానం భూముల నుండి ఖాళీ చేసి పోలవరం నిర్వాసితులకు, పునరవాసానికి, సాగుకు కేటాయించాలని, అలాగే మిగిలిన భూములను, స్థానికులనివాసానికి, వ్యవసాయానికి కేటాయిస్తూ ఆదివాసీ హక్కులకు అనుకూలంగా, దేవస్థానానికి ఆదాయం సమకూర్చే విధంగా నిర్ణయం, విధానం చేపట్టాలని, లేదంటే ఈ పోరాటం ఆగదని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు దేవస్థానం భూముల విషయంలో న్యాయం చేయని పక్షంలో భూములను ఆదివాసీలం స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి విశాల చంద్రయ్యదొర, కుంజా అనిల్, ఉమ్మల దుర్గారెడ్డి, కూర నాగేశ్వరరావు, బంగారు వెంకటేశ్వర్లు, సోడె నాగమణి, సూట్రూ వెంకటలక్ష్మి, రాజమ్మ, నాలుగు మండలాల ప్రజానీకం పాల్గొన్నారు.




## నిందితుని అరెస్టు

మధిర, నవంబర్ 11, ప్రభాతవార్త : పట్టణంలో పలు చోరీలకు పాల్పడిన కేసులో నింధితునిగా ఉన్న ఎన్టీఆర్ జిల్లా వి అన్నవరం గ్రామానికి చెందిన పెరుమాళ్ళపల్లి వినోద్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ ఓ మురళి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... గత వారం మధిరలో యూనియన్ బ్యాంక్ ఆఫీసులో జరిగిన దొంగతనం, 2రోజుల క్రితం లడక్ బజార్‌లో రైస్‌మిల్లు జరిగిన దొంగతనానికి సంబంధించి ఇతను నింధితునిగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వ్యక్తి జల్సాలకు అలవాటు పడి చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గత వారం యూనియన్ బ్యాంక్ వెనుక నుంచి గోడ దూకి వచ్చి ఒక గడ్డపార తోటి దొంగతనం చేయడానికి ప్రయత్నించినాడని, కొన్ని రోజుల తర్వాత లడక్ బజార్‌లోని ఒక రైస్ మిల్లులోకి వెళ్ళి అట్టి లాకర్‌ని పగలగొట్టి రూ. 5వేలు దొంగతనం చేసినట్లు సీఐ తెలిపారు. దొంగతనం కేసులకు సంబందించి మధిర టౌన్ ఎస్సై సతీష్ కుమార్, కానిస్టేబుల్ కొండ, రవి హోంగార్డ్ కలసి నింధితున్ని శుక్రవారం పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నింధితున్ని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు పంపారు. కేసును చేధించిన ఎస్సై కానిస్టేబుల్ , హోంగార్డుకు రివార్డులు అందించినట్లు సీఐ వడ్డేపల్లి మురళి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు





తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 11 మండల పరిదిలోని అంబేద్కర్‌నగర్ వద్ద కారు డికొన్న సంఘటనలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వైరా మండలం ముసలిమడుగుకు చెందిన వేముల వంశీ కారు డి కొన్న సంఘటనలో కాలు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సుఖవ్యాధులపై అవగాహన



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త: అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో పలు రకాల సుఖవ్యాధులపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌ఫండ్ సూపర్‌వైజర్ మధుబాబు మాట్లాడుతూ హెచ్‌ఐవి, టిబి, ఎయిడ్స్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. అదే విధంగా గర్భిణీలు రక్తపరీక్షలు తప్పకుండా చేసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. హెచ్‌ఐవి ఉన్నవారికి ప్రభుత్వం రూ. 2016లు ప్రతీనెల అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టం రమ్య, ఉప సర్పంచ్ కేదర్‌నాద్, పంచాయతీ సిబ్బంది, లింక్ వర్కర్ స్వప్న, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం చోరీ

మధిర, నవంబర్ 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ సాయి అనే వ్యక్తి తమ ద్విచక్ర వాహనం అపహరణకు గురైందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్నా ఎస్సై సోమసతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. 2రోజుల క్రితం తన ద్విచక్ర వాహనం టీఎస్04 ఈక్యూ 6447 హెచ్ఎఫ్ డీలక్స్ తన ముందు వద్ద పెట్టగా ఎవ్వరో గురునత తెలియని దొంగలు తీసుకువెళ్ళినారని ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## గోశాలకు కెనరా బ్యాంకు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో చిత్రకూట మండపం ఎదురుగా గల గోశాలలోని గోవుల సంరక్షణార్థం ప్రత్యేక షెడ్ నిర్మించుటకై కెనరా బ్యాంకు భద్రాచలం ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ద్వారా రూ.2లక్షల చెక్కును కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ కే.ఎస్. మాధవి శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన విచారణ కార్యాలయంలో గల కార్యనిర్వహణాధికారి బి.శివాజీకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భ్రవాణ్, కెనరా బ్యాంకు భద్రాచలం బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, కెనరా బ్యాంకు వరంగల్ రీజనల్ ఆఫీస్ మేనేజర్ రాము పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికేట్ కేంద్రం ప్రారంభం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు రోడ్డులోని డా.ఉదయ్ ఆసుపత్రికి ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 14న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు టిఎస్ ఫోలియో యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్లు తీయడం జరుగుతుందని ఆల్‌పెన్షనర్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున కేంద్రంకు వచ్చేటప్పుడు పీపీవో ఐడీ నెంబర్, అకౌంట్ నెంబర్ తీసుకురావాలని, అదేరోజు మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఉచిత కంటి పరీక్ష వైద్యశిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కేంద్రానికి హెల్త్‌కార్డులు కలిగిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అర్హులని, వైద్యపరీక్షలకు ఖచ్చితంగా హెల్త్‌కార్డులు తీసుకురావాలని, వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం శుక్లాలు ఉన్నవారికి అదేరోజు వారి వ్యాన్‌లో తీసుకు వెళ్ళి ఆపరేషన్‌లు చేసి మరలా కార్యాలయం ముందు దింపుతారని, అదేవిధంగా ఉచిత భోజన వసతి సౌకర్యం, ఉచితం మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్. వీ.ప్రసాద్, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, సుబ్బయ్యచౌదరి, టి.శివప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, పంపన సత్యనారాయణ, రాంబాబు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు శుక్రవారం ఏర్పాటు చేశారు. పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష్మీపురం, బంజర, కృష్ణసాగర్, సంజీవరెడ్డి పాలెం, ఇరవెండి, నాగినేనిప్రోలు, సోంపల్లిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, ఏఎంసి చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, సర్పంచ్ సోంపాక నాగమణి, ఏడి తాతారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీపురం గోవింద్ రెడ్డి, రైతులు, సొసైటీ సిబ్బంది సీఈవో బత్తిన ప్రసాద్, ఉమర్, తిరుపతిరెడ్డి, నాగలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధిపై బిజెపి స్పష్టమైన వైఖరి చెప్పాలి

**-కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు భాజపాకు లేదు**

**-సీపీఐ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని భద్రాద్రి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు సందర్భంగా భద్రాచలం వచ్చిన భాజపా రాష్ట్ర నాయకులు భద్రాద్రి విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ పార్టీ కార్యవర్గ సమావేశం పందా ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ.. దక్షిణ అయోధ్య భద్రాచలంపై భాజపాకు ఏమాత్రం ప్రేమ ఉన్న కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయించి అభివృద్ధి చేయాలని, భద్రాద్రి అభివృద్ధికి ఆటకంగా మారిన ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలిపేందుకు భాజపా ప్రభుత్వం కేంద్రంలో ఆర్డినెన్స్ తేవాలని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ మతోన్మాద చర్యలను కమ్యూనిస్టులు కట్టడి చేశారని కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు భాజపాకు లేదని అన్నారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ భద్రాచలంలో నిర్వహించడం భాజపా నాయకుల వ్యక్తిగత వ్యవహారమని కానీ భద్రాచల ప్రాంతానికి భాజపా ఏమి న్యాయం చేసిందో ఈ సందర్భంగా చెప్పాలని రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బల్లా సాయికుమార్, మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, మీసాల భాస్కరరావు, బత్తుల నరసింహులు, ఎస్వీఎస్ నాయకుడు, హిమాం ఖాసిం, ముప్వా రామలక్ష్మి, బైరు వరలక్ష్మి పాల్గొన్నారు.

## తొలిమెట్టు అమలు తీరుతెన్నులను పరిశీలించిన

**-జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల హాజరు శాతం పెంచితే తొలిమెట్టు విజయవంతం అవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ తెలిపారు. శుక్రవారం స్థానిక బిపిఎల్ ఉన్నత పాఠశాలలో బూర్గంపహాడ్, భద్రాచలం మండలాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో తొలిమెట్టు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో తొలిమెట్టు అమలు, పిల్లల ప్రగతిపై వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో చర్చించారు. ఈనెల 10వ తేది నుండి 30వ తేది వరకు రెండవ విడత తొలిమెట్టు అమలు ఎక్కాలు, ఇంగ్లీష్ పదాలు, కొన్ని తెలుగు పదాలు, బిగ్గరగా చదివించాలని, ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలతో ఆంగ్లంలో మాట్లాడించాలని, దీనికై జిల్లా విద్యా శాఖ పంపిణీ చేసిన ఆంగ్ల మాడ్యూల్‌ను విరివిగా ఉపయోగించాలని తెలిపారు. ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లో తొలిమెట్టు అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు అందరు పిల్లలతో కనీస బాషా, గణిత సామర్థ్యాల పెంపుదలకు కంకణం కట్టుకొని పని చేయాలని తెలిపారు. ఈ మండల విద్యాధికారి సమ్మయ్య, జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్, సమ్మిళితం విద్యా కో ఆర్డినేటర్ సైదులు, జిల్లా సహాయ గణాంక అధికారి సతీష్, బిపిఎల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుటుకులే, రెండు మండలాల తొలిమెట్టు నోడల్ అధికారులు రమ, నీరజ, అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా మహారుద్రయాగం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని శిల్పినగర్‌లో గల శ్రీదుర్గాగాయత్రి సర్వదేవతా శక్తిపీఠంలో గత 6 రోజుల నుండి శ్రీలక్ష్మీనారాయణ సహిత మహారుద్రయాగం లక్ష ఆవు పిడకలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం కమలాలయ శ్రీమహాలక్ష్మి హోమములు, త్రిశక్తి పూర్వక శ్రీలలితా హోమములు నిర్వహించారు. 11 రోజులు జరిగే ఈ మహాయాగంలో శతరుద్రాయం 108 సార్లు, నమకపూర్వకంగా మహారుద్రానికి హోమాలు, పురుషసూక్తి, నారాయణసూక్త, శ్రీసూక్త పూర్వకంగా శ్రీలక్ష్మీనారాయణహోమాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు సర్వదేవాస్వరూపిణి గోమాతకు పూజలు చేస్తున్నారు. శనివారం రోజున నవగ్రహా, నక్షత్ర రాశి హోమాలు నిర్వహిస్తారు. ఆదివారం మహాసౌర హోమములు, జ్ఞాన సరస్వతి హోమాలు జరుపుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పండిత కే.వీ.సుబ్రహ్మణ్యశర్మ, విశ్వతేజశర్మ, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, శ్రీనివాస్, సామ్రాజ్యం పాల్గొన్నారు.

## బీసీసీ క్రిష్టియన్‌లకు దళిత బంధు పథకం నిలిపివేయాలి

**-జెట్టి వెంకటరాజు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల అభివృద్ధికి పథకం అందేలా ప్రవేశపెట్టిందని అట్టి పథకాన్ని కొంతమంది బీసీసీలుగా చెలామణి అవుతున్న క్రిష్టియన్‌లు నకిలీ ఎస్సీ సర్టిఫికేట్‌లు పొంది దళితబంధు పథకాన్ని చేజిక్కించుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నారని, అట్టి ప్రయత్నాలను అధికారులు నిలుపుదల చేయాలని, దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి వెంకటరాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో పీ.నాగేశ్వరరావు అధ్యక్షతన ఆ సంఘం సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జెట్టి వెంకటరాజు పాల్గొని మాట్లాడుతూ .. దళిత బంధు పథకం కోసం బీసీసీలుగా ఉన్న క్రిష్టియన్‌లు ఎస్సీ సర్టిఫికేట్‌ల కోసం రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి తప్పుడు సర్టిఫికేట్‌లను పొందుతున్నారని, తప్పుడు కులధృవీకరణ పత్రాలు పొందుతున్నారని, అట్టి దారుణాలకు అదికారులు అడ్డు కట్ట వేసి క్రిష్టియన్‌లకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇవ్వకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజమైన దళితులకు దళిత బంధు పథకం అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆ సంఘం నాయకులు కన్నయ్య, రమణ, భాస్కరరావు, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్‌ల సమస్యలను పరిష్కరించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




అంగన్ వాడీ కేంద్రాల లో పనిచేస్తున్న టీచర్లు, హెల్పర్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ (సీపీఐ అనుబంధం) మండల కార్యదర్శి నోముల రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఉన్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐసీడీఎస్ సిబ్బందికి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శనివారం జరిగే అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ యూనియన్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని అంగన్‌వాడీలో పనిచేస్తున్న కార్మికులను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి చెందాల్సిన రాయితీలను చెల్లించాలన్నారు. శనివారం కొత్తగూడెంలో జరిగే మహాసభలకు అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు నర్సమ్మ, లక్ష్మి, ఏఐటీయూసీ మండల నాయకులు తాటిపూడి రమేష్, పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పిడి ఆకస్మిక తనిఖీ



బోనకల్, నవంబర్ 11, ప్రభాతవార్త :

మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను ఖమ్మం డిడబ్ల్యువో పీడీ సంధ్యారాణి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇందులో భాగంగా బోనకల్ గ్రామంలోని అంగన్వాడీ 1,4,5 సెంటర్లను తనిఖీ చేసి పలు రిజిస్టర్లను, సెంటర్‌లో ఉండాల్సిన స్టాకును, పిల్లలకు అందిస్తున్న పౌస్టికాహార నిల్వలను సమీక్షించారు. పిల్లల యొక్క ఎత్తు, బరువులను చూశారు. అదే విధంగా మెనూ ప్రకారం వండవల్సిన ఆహారాన్ని పరిశీలించారు. లబ్దిదారులకు అందుతున్న సేవలను గురించి అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మహిళలకు, గర్భినీ స్త్రీలకు ఫౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీ సంధ్యారాణి చేతుల మీదుగా పలువురు లబ్దిదారులకు బాలామృతం, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిడబ్ల్యువో పీడీ సంధ్యారాణి మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు 100శాతం వినియోగించుకునేలా కృషి చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చే బాఇలబాలికలకు ఆటపాటలతో నర్సరీ విద్యను అందించాలన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం అన్ని పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యువో పీడీ సంధ్యారాణి, పోషణ అభియాన్ అధికారిణి హిమబిందు, ఏసీడీపీవో కమలప్రియ, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు శిరీష, రమాదేవి, నాగమణి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతు సంక్షేమం దిశగా కేంద్రం అడుగులు

### రామగుండం కర్మాగారంతో రైతాంగానికి నిరుద్యోగులకు మేలు

### విలేకరుల సమావేశంలో భాజపా రాష్ట్రనాయకులు విజయరాజు



మధిర, నవంబర్ 11, ప్రభాతవార్త :

తెలంగాణలో భవిష్యత్తు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా కేంద్రంలోని మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పెరుమాలపల్లి విజయరాజు, మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు శుక్రవారం పేర్కొన్నారు. మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్రమోడీ శనివారం రామగుండం ఎరువుల కార్మగారాన్ని పున: ప్రారంభిచనున్నారని, దీని ద్వాఆర రాష్ట్రంలోని రైతాంగానికి కేవలం రూ. 200లకే యూరియా బస్తా ఉందన్నారు. నాణ్యమైన యూరియాను రైతులకు అందించడం ద్వారా గొప్ప ప్రయోజనం చేకూరాలనే లక్ష్యంగా రైతులకు సంబంధించిన ఎరువుల కర్మాగారాన్ని ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేయనున్నారని అన్నారు. ఈ కర్మాగారంలో ఉత్పతినత అయ్యే యూరియాను దేశవ్యాప్తంగా పంపిణీ చేయనున్నారని వారు పేర్కొన్నారు. ఈ కర్మాగారం ద్వారా సుమారు 3వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరగనుండగా మరో 2వేల మంది పరోక్షంగా జీవనోపాధిని పొందనున్నారని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలో ఉన్న వనరులతోయ దేశంలోని, రాష్ట్రాలను యూనిట్లుగా గుర్తించి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, దీనిని రాజకీయ కోణంతో చూడడం విమర్శలు చేయడం అధికార పార్టీ నాయకులకు మంత్రులకు తగదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రదాని నరేంద్రమోడీ నేతృత్వంలో పనిచేస్తున్నదని, దీనిని ప్రజలందరూ గుర్తించి ఆశీర్వదించిలని వారు కోరారు. రేపు రాష్ట్రంలో జరగనున్న ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ప్రజలందరికీ వారు కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, బీజేవైఎం మండల అధ్యక్షులు కె రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటిని కలిసిన గోకినపల్లి యువకులు

### రెండు కాళ్లు లేని అభాగ్యురాలని ఆదుకోండి...





ముదిగొండ,నవంబర్ 11, ప్రభాతవార్త :

మండలంలోని గోకినపల్లి గ్రామానికి చెందిన కొంత మంది యువకులు శుక్రవారం రోజున మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి రెండు కాళ్ళు లేని ఒక అభాగ్యురాలిని ఆదుకోవాలని కోరారు. తన పేరు అరుణ అని తరకు ఒక 6సంవత్సరాల బాబు అని అరుణకు ఒక 4సంవత్సరాల క్రితం యాక్సిడెంట్‌లో 2కాళ్ళు పోయి ఉపాధి కోల్పోయిందని అప్పటి నుండి ముసలితనంలో ఉన్న వాళ్ళ అమ్మ పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తుందని ప్రస్తుతం ఉండటానికి ఇల్లు కూడా లేక ప్రభుత్వ పాఠశాలలో నివాసం ఉంటుందని అరుణ అమ్మ వయస్సు మీద పడటంతో జీవనం కష్టతరంగా మారిందని ఎంతో మంది నాయకులు చెప్పిన ఎవ్వరు సహాయం చేయలేదని, వారి బాధ చూడలేక ఊరిలో ఉండే కొంత మంది యువకులం కలిసి వారికి కొంత ఆర్థిక సహాయం చేసామని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలిపారు. యువకులు చెప్పిన దానికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎంపీ యువకులు చెసిన మంచి పనికి మెచ్చుకొని త్వరలోనే మీ గ్రామానికి వస్తానని అరుణకు కచ్చితంగా సహాయం చేద్దామని తెలిపినట్లు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియాజ్, సాయి, మహబూబ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమిపై గిరిజనేతరులకు ఏ విధంగా హక్కు కల్పిస్తారు ..?

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీతానగరం రెవెన్యూ గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 14లో గల ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులైన దళితులకు అధికారులు ఏ విధంగా హక్కు కల్పిస్తారని ఏఎస్పీ, ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షులు సోందె మల్లుదొర ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. గోవిందాపురం గ్రామంలో కుర్సం చంటి అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో మాట్లాడుతూ .. ప్రభుత్వ భూమిపై గిరిజనేతరుల పెత్తనం ఏమిటని, సర్వే నెంబర్ 14లో గల ప్రభుత్వ భూమిలో అధికారులు క్రీడా మైదానానికి కేటాయించి అందులో కొంత భూమిని గిరజనేతరులైన దళితులకు అప్పగించడం 1/70 చట్టానికి విరుద్ధమని దుయ్యబట్టారు. సర్వే నెంబర్ 14లో గల వివాదాన్ని త్వరిత గతిన పరిష్కరించి ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కృష్ణబాబు, తెల్లం రవికృష్ణ, తెల్లం రాము, శ్రీను, కామేష్, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాలకు నిధులు విడుదల తర్వాతనే తెలంగాణకు రా... మోడీ...!



బోనకల్, నవంబర్ 11, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్టం ఏర్పడి వివక్షనా..? కేంద్ర ప్రభుత్వం తెలంగాణ గ్రామీణాభివృద్ధిని ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ అమిత్ షాలు తెలంగాణకు రావాల్సిన ఎఫ్ఎఫ్‌సి నిధులను నిలిపివేశారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన 7 సంవత్సరాల వరకు లేని ఆంక్షలు అధికార గర్వంతో కొత్త కొతనత ఆంక్షలు విధిస్తూ తెలంగాణ ప్రభుత్వం మాకు పత్రాలు సమర్పించలేదని సాకు చూపిస్తూ తెలంగాణ గ్రామాలకు విడుదల చేయాల్సినటువంటి 15వ ఫైనాన్స్ నిధులను గత 6నెలలుగా జాప్యం చేస్తూ మోడీ అమిత్‌షాలు కుట్రలు పన్నుతున్నారు. తెలంగాణ గ్రామాల మీద మీకు అంత కుట్ర ఎందుకు...? తెలంగాణ గ్రామాలు బాగుపడడం ఇష్టం లేని బీజేపీ పెద్దలు కుట్రలు పన్నుతున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికి... అక్కడ నిలిచిపోయాయి. అర్దికభారం మోయలేక సర్పంచులందరూ అప్పుల పాలై తలలు పట్టుకుంటున్నారు. తెలంగాణాలో సర్పంచ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 6నెలల నిధులు రాక గ్రామాల్లో సరనపంచ్‌లు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రాలు గ్రామ పంచాయితీలకు ఇవ్వాల్సిన ఎఫ్ఎఫ్‌సి నిధులను వెంటనే విడుదల చేసిన తర్వాతనే మోడీ తెలంగాణకు రావాలి... లేదంటే తీవ్రత పరిణామాలు ఉంటాయని సరనపంచ్‌ల తరుపున హెచ్చరిస్తున్నారు.

### మల్టీపర్సన్‌లకు నిధులు రాక నరకయాతన

బోనకల్, నవంబర్ 11, ప్రభాతవార్త :



ఎల్ గోవిందాపురం గ్రామ పంచాయితీ గత 3నెలలుగా మల్టీపర్సన్‌లకు నిధులు రాక నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారికి సరైన సమయంలో ప్రతి నెల 1వ తేదీన జీతం అందేలాగా ఏర్పాటు చేయాలని,ఇలానే కొనసాగితే మా కుటుంబాలలో తీవ్ర ఇబ్బంది పడాల్సిన పరిస్దితి ఏర్పడే విదంగా ఉంది. 2రోజులలో మా జీతాలు పడకపోతే మా విధులను నిలిపివేసి బోనకల్ ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నిచోట్ల ఇదే ఇబ్బంది జరుగుతా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేస్తారని కోరారు. 2 రోజులలో జీతాలు పడకపోతే మొదటిగా చెత్త సేకరించకుండా, నీళ్ళు వదలకుండా నిలిపివేస్తామని, ఇలా అన్ని మండలాలు, అన్ని గ్రామాల వర్కర్లు ఇదే చేస్తారు.

### అంగన్వాడీ టీచర్లకు యాప్ పై అవగాహన

ముదిగొండ, నవంబర్ 11, ప్రభాతవార్త :

అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల వివరాలను న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం (ఎన్‌హెచ్‌టీఎస్) యాప్ పై మండలంలోని అంగన్వాడీ టీచర్లకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖమ్మం రూరల్ ఐసీడీఎస్, సీడీపీవో సరస్వతి అవగాహన కల్పించారు. ఈ యాప్‌ను ప్రతి అంగన్వాడీ టీచర్ సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ ని ఇన్‌స్టాల్ చేసుకొని అందులో అంగన్వాడీ టీచర్, ఆయా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సంబందించిన అటెండెన్స్ నమోదు చేయాలన్నారు. పిల్లల బరువులు, గర్భినీల రిజిస్ట్రేషన్, ఫుడ్ స్టాక్ యాన్ని తదితర వివరాలను నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్‌లు విజయకుమారి, రాజకుమారి, అంగన్వాడీ టీచర్లు వినోద, లక్ష్మి, చంద్రకళ, ఉమాదేవి, విజయ, పుష్పలత, పద్మ, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*చంద్రుగొండ, నవంబర్ 11 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ, పోకలగూడెంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లల్లో మరమ్మతుల దృష్ట్యా శనివారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని చంద్రుగొండ అసిస్టెంట్ ఇంజనీర్ ఎంఎల్ నరసింహారావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు పవర్ కట్ ఉంటుందని, చంద్రుగొండ, అయ్యన్నపాలెం, దామరచర్ల, తిప్పనపల్లి, సత్యనారాయణపురం, దుబ్బతండా, రావికంపాడు, బెండాలపాడు, గుర్రాయిగూడెం, పోకలగూడెం, గానుగపాడు, రేపల్లెవాడ, తుంగారం, టేకుల బంజర, ఎంబీ తండా, మంగయ్య బంజర, బాల్యాతండా, వెంకట్యాతండా, వంక నంబర్, కరిసెలబోడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గిరిజనుల అభివృద్ధే జలగం ట్రస్టు లక్ష్యం : ఎమ్మెల్యే మెచ్చా

**-వెనుకబడ్డ గిరిజన గ్రామాలను దత్తత తీసుకుందాం : మాజీ మంత్రి జలగం**

*ములకలపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :*

గిరిజనుల అభివృద్ధే జలగం ట్రస్టు లక్ష్యమని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం గుండాలపాడు మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన మోటార్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా జలగం వెంగళరావు మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం పాటుపడ్డారని, ప్రస్తుతం తన కుమారుడు మాజీ మంత్రి జలగం ప్రసాదరావు కూడా ఆయన బాటలో నడుస్తున్నారని జలగం ట్రస్టు సేవలను కొనియాడారు. తన నియోజకవర్గంలో వ్యవసాయం కోసం విద్యుత్ లైన్లు, బోర్లు వేసి వాటికి జలగం ట్రస్టు సగం సబ్సిడీ ద్వారామోటార్లను అందజేయడం సాధారణ విషయం కాదన్నారు. వెనుకబడ్డ ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కోసం మనమందరం కృషిచేయాలని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు కోరారు. చేతనైతే వాటిని



దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాత గుండాలపాడు పంచాయతీలో రూ.12.5లక్షలతో 70 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి 25 విద్యుత్ మోటార్లు, స్టార్టర్లను గిరిజనులకు జలగం ట్రస్టు అందించడం ఆనందంగా ఉందన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, రాజకీయ నాయకులు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా గుండాలపాడు పరిధిలో ఏడు గ్రామాలకు ఒకే పాఠశాల ఉందని, అంగన్‌వాడీ, హెల్త్‌సబ్‌సెంటర్, రోడ్డు సౌకర్యం కోసం గ్రామస్థులు సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ నూపా సరోజిని జలగం దృష్టికి తెచ్చారు. స్పందించిన జలగం అక్కడే ఉన్న స్థానిక ఎమ్మెల్యే మెచ్చాకు ఈ విషయం చెప్పగా గ్రామాభివృద్ధికి అధికారులతో మాట్లాడి వేగంగా పనులు జరిగేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెచ్చా ప్రత్యేక చొరవతో హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు కుమార్తె మానసను పరామర్శించి ఆరోగ్యస్థితిఇన అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ఈడీ విజయ్‌ను ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం కుమారి, ఎంపీపీ మట్ల నాగమణి, సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, బైటి రాజేష్, ఎంపీటీసీ తులసి, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీవో లక్ష్మయ్య, విద్యుత్ ఎస్ఈ రమేష్, డీఈ విజయ్, ఐటీడీఏ డీఈ రామిరెడ్డి, నీటిపారుదలడీఈ మోతీలాల్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, సీఐ నాగరాజు, రేంజర్ కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ కారం రాము, నాయకులు తాండ్ర రాంబాబు, పామర్తి వెంకటేశ్వర్లు, కోమళ్ల దుర్గాప్రసాద్, తాండ్ర కృపాకర్, ప్రభాకర్, పాలకుర్తి ప్రసాద్, షఫీ, ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*చుంచుపల్లి, నవంబర్ 11 - ప్రభాతవార్త:*



రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏరాప్రటు చేశామని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. మండలంలోని పెనగడపలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సొసైటీ ఆధ్వర్యంలో సుజాతనగర్, వేపలగడ్డ, సింగభూపాలెం, గరీబ్‌పేట, పెనగడప, చుంచుపల్లి, పెనుబల్లి, హేమచంద్రాపురం, రేగళ్ల, చాతకొండ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, సొసైటీ సీఈవో సారయ్య, మానిటరింగ్ అధికారి సందీప్‌కుమార్, సర్పంచ్ కళావతి పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో పోషణ వనముల ప్రారంభం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:*

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్ దిశా నిర్దేశాలను అనుసరించి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్, ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్‌లో పోషణ వనములను శుక్రవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా మొత్తం 26 రకాల పండ్ల మొక్కలు అత్తి, ఇప్ప, ఈత, ఉసిరి, కరివేప, కొబ్బరి, ఖర్జురం, చిన్న ఉసిరి, చింత, జామ, జీడిమామిడి, తాని, దానిమ్మ, నిమ్మ, నేరేడు, పొగడ, బాదం, బొప్పాయి, మామిడి, మారేడు, రామఫలం, వాక్కాయ, వెలగ, సపోటాలను ఇండియాన్ మెడికల్ హెరిటేజ్ కాలేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ ప్రారంభించారు. మొత్తం 127 మొక్కలను ఆయన నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ గౌతమి, డ్రాయింగ్ టీచర్ రమేష్, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు ఛలో ఢిల్లీ

*పాల్వంచ రూరల్, నవంబర్ 11 - ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణకు పిడమర్తి రవితోనే సాధ్యం అని, అందుకే ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీన చేపట్టినట్లు అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, యాదిగ యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 29, 30 తేదీల్లో మాదిగ జేఏసీ ప్రజాసంఘాల జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని అన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ముగిసిన కంపెనీస్థాయి హాకీ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 11 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న కంపెనీ స్థాయి హాకీ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు వేడుకలో ఎస్‌వోటు జీఎం నారాయణరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. సెమీఫైనల్స్‌లో శ్రీరాంపూర్ జట్టు, కొత్తగూడెం ఏరియా కార్పోరేట్ జట్లు విజయం సాధించాయి. ఆ తరువాత జరిగిన ఫైనల్స్‌లో రాంపూర్ జట్టుపై కొత్తగూడెం ఏరియా కార్పోరేట్ జట్టు ఘన విజయం సాధించింది. పాలడుగు శ్రీనివాస్, ఎం. మురళి, విజయ్, సుందర్‌రాజు, ఎంసీ పాస్‌నెట్, రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రేంకుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, మహేష్, ఈశ్వర్, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## మాలోత్ సామ్య, నాగేశ్వరరావులను పరామర్శించిన ఎడవల్లి

*పాల్వంచ టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:*



మండలంలోని నాగారంలో మాలోత్ సామ్య, బాదార్ల నాగేశ్వరరావుల ఆరోగ్యం బాగులేక మంచాన పడ్డపెద్దవారిని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పరామర్శించారు. వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య మెలకువలు తెలిపారు. నూకల రంగారావు, చారి, కొండం వెంకన్నగౌడ్‌లు పాల్గొన్నారు.

## సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఎడవల్లి

*పాల్వంచ, నవంబర్ 11 - ప్రభాతవార్త:*



గత 14 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టళ్ల దినసరి ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని పాల్వంచ మండలం కిన్నెరసాని ఐటీడీఏ పరిధి ఆశ్రమ పాఠశాల వద్ద టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా గత 14 రోజులుగా దినసరి ఉద్యోగులు చేస్తున్న సమ్మె రాష్ట్ర ప్రభుత్వానికి కానీ ఐటీడీఏ అధికారులకు కానీ సాధారణ విషయంలా కనపడుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి ఉద్యోగులు కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రమే గుర్తుకు వస్తారని, ఎన్నికల సమయంలో అరచేతిలో వైకుంఠం చూఉపి ఎన్నికలు ముగిసాక ఏ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గుండా శ్రీనివాసం -వు, కట్టా సోమయ్య, జలీల్, నూకల రంగారావు, చారీ, వీరయ్య చౌదరి, రాము నాయక్, వెంకన్న, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## సింగరేణి స్థలాలను రక్షించుకునేందుకు ఉద్యమిస్తాం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:*



సింగరేణి లీజుకొచ్చిన భూముల్లో అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న, భవంతులు కట్టి కిరాయికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్న ఇంటి యజమానులపై చర్యలు తీసుకోవాలని సింగరేణి భూపరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బండి రాజుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండన చేశారు. రామవరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం ప్రజలకు సేవ చేసేందుకు, మౌలిక వసతులను కల్పించే గతంలో కొంతమందికి స్థలాలను లీజుకిచ్చిందని, కాలక్రమేణా ఆ స్థలాలను సింగరేణి స్థలాలను ప్రభుత్వానికి అప్పగించిందని, ఆ తరువాత కొంతమంది ఎక్కువ మొత్తం విస్తీర్ణాన్ని ఆక్రమించిన బడాబాబులు వాటిని సొంత స్థలాలుగా పరిగణించుకొని యాజమాన్య హక్కులు పొందుతున్నారన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

పాల్వంచ, నవంబర్ 11 - ప్రభాతవార్త:
మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్‌జయంతి సందర్భంగా శుక్రవారం పాల్వంచ పట్టణంలోని బొల్లోరిగూడెంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, నవభారత్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మైనార్టీల అభివద్ధి కోసం సీఎం వేలాది కోట్లను వెచ్చిస్తూ పరిపాలన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో




కొత్వాల శ్రీనివాసరావు, మైనార్టీ అధికారి ఎం.యాదగిరి, జమీమాజాన్, టీఆర్ఎస్ సంజీవరావు, సులోచన, ప్రిన్సిపాల్‌లు నబీబీ, నాయకులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ శక్తులకు తొత్తు మోదీ గో బ్యాక్

జూలూరూడు, నవంబర్ 11 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ విభజన హామీలను నెరవేర్చలేని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆరోపించారు., శుక్రవారం సీపీఐ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. బయ్యారంలో స్టీల్ ప్యాక్టరీ ఏర్పాటు హామీపై కేంద్రం నుంచి ఎలాంటి కదలిక లేదని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెట్టకుండా తెలంగాణపై చిన్నచూపు చూస్తున్నారని ఇవన్నీ మర్చిపోయి ప్రధాని తెలంగాణలో పర్యటించడం ఏంటని ప్రశ్నించారు. దేశంలో 157 మెడికల్ కాలేజీల్లో 16 ఐఐఎం, 87 నవోదయ పాఠశాలలు, 12 ఐసీఆర్, ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలు మంజూరు చేసన తెలంగాణ రాష్ట్రానికి ఈ ఒక్క విద్యాసంస్థ కూడా కేంద్రం మంజూరు చేయలేదని అన్నారు. వెంటనే మోడీ తన పర్యటనను విమరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, గుత్తుల సత్యనారాయణ, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, షేక్ నాగుల్‌మీరా, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పర్యటనను అడ్డుకుంటాం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - ప్రభాతవార్త:
ఫాసిస్టు మోడీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరడదామని, అదాని, అంబానీ కార్పోరేట్ పాద సేవకు అంకితం చేసేందుకే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని మరలా ప్రారంభించేందుకు మోడీ వస్తున్నారని, ఆయన పర్యటనను అడ్డుకుంటామని ఇఫ్టూ నాయకులు కందగట్ల సురేందర్, ఎల్ విశ్వనాథం, హెచ్ఎంఎస్ నాయకులు గోడ రమేష్‌లు అన్నారు. ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... శనివారం నాడు పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎరువుల పరిశ్రమలను మరలా ప్రారంభించేందుక మోడీ వస్తున్నందున ఆయన పర్యటనను విమరించుకోవాలని, మోడీ గో బ్యాక్ నినాదంతో నిరసన చేపట్టాలన్నారు. 11వ తేవన ఒప్పందం సంవత్సరంనర కాలంగా పెండింగ్‌లో ఉందని, ఇప్పటికే 7 దఫాలుగా జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. మూడుశాతం కంటే ఎక్కువ పెంచేది లేదని కరాఖండిగా చెప్తున్నారని, బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తూ గని కార్మికుల వేతన ఒప్పందం ముందుకు సాగకుండా మోడీ ప్రభుత్వం విధానాలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ నుంచి మోత్కూరి మల్లికార్జున్‌రావు, మిదునూరి సంజీవరావు, హెచ్ఎంఎస్ నుంచి ఆంజనేయులు, ఎండీ ఆసీఫ్‌లు పాల్గొన్నారు.




## మోడీకి జిల్లా ప్రజల నిరసనల సెగ తగలాలి

కొత్తగూడెం, నవంబర్ 11 - ప్రభాతవార్త:
కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ పర్యటనను అడ్డుకుంటామని, మోడీకి జిల్లా ప్రజల నిరసనల సెగ తగలాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యలు అన్నారు. శనివారం జరిగిన సీపీఐ, సీపీఎం సంయుక్త సమావేశంలో వారు మాట్లాడారు. విభజన చట్టాన్ని తుంగలో తొక్కి తెలంగాణకు అన్యాయం చేయడంతో పాటు కార్పోరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్న ప్రధాన మంత్రి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదన్నారు. మోడీ దేశ ప్రజల కోసం కాకుండా అదాని, అంబానీ లాంటి కుబేరులకు కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజ విశ్వవిద్యాలయం ఏర్పాటు నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ పట్ల వివక్షత చూపుతున్నారన్నారు. జిల్లా ప్రజలంతా ఏకమై మోడీ గో బ్యాక్ అంటూ ఆయన పర్యటనను అడ్డుకొని తీరుతామన్నారు. గుత్తుల సత్యనారాయణ, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, పాల్గొన్నారు.




## ప్రధాని చేతుల మీదుగా భద్రాచలం - సత్తుపల్లి రైల్వేలైన్ ప్రారంబం

కొత్తగూడెం, నవంబర్ 11 - ప్రభాతవార్త:
భద్రాచలం రోడ్డు నుంచి సత్తుపల్లి వరకు సుమారు రూ.950 కోట్లతో నిర్మించిన రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ప్రారంభించడం గర్వకారణంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు



సత్యనారాయణ చిన్ని అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భద్రాచలం రోడ్ - సత్తుపల్లి రైల్వేలైన్‌ను ప్రధాని ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ రైల్వేలైన్ ద్వారా సత్తుపల్లి ఉపరితల బొగ్గుగనుల నుంచి తక్కువ ఖర్చుతో బొగ్గు రవాణా చేపట్టవచ్చన్నారు. సత్తుపల్లి నుంచి కొత్తగూడెం వరకు అధిక బరువు ఉన్న వాహనాలతో బొగ్గు రవాణా చేయడం వల్ల రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు జరిగేవని అన్నారు. రైళ్ల ద్వారా బొగ్గు రవాణా చేయడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు రహదారుల నాణ్యత దెబ్బతినకుండా కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, నోముల రవి రమేష్, విమల్‌కుమార్ జైన్, లక్ష్మణ్ అగర్వాల్, పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, బాల వెంకటరెడ్డి, వంశీ, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.




## రాజకీయ దురుద్దేశంతోనే ఐటీ, ఈడీ దాడులు: ఎమ్మెల్యే

కొత్తగూడెం, నవంబర్ 11 - ప్రభాతవార్త:



రాజకీయ దురుద్దేశంతోనే మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రల నివాసాలపై ఐటీ, ఈడీ దాడులు చేయించారని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయ ఉనికి కోసమే బీజేపీ దాడులు చేయించిందని, బీసీ కులానికి చెందిన మున్నూరుకాపులను ఇబ్బంది పెడుతూ బీజేపీ కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని, ఈ దాడులను ఆపకపోతే బీసీలు, మున్నూరుకాపుల సత్తా చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బాదావత్ శాంతి, భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్‌యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## దిశ కమిటీ సమావేశం వాయిదా

కొత్తగూడెం, నవంబర్ 11 - ప్రభాతవార్త:
శనివారం నాడు నిర్వహించ తలపెట్టిన దిశ కమిటీ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని డీఆర్‌డీవో మదుసూధన్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం వాయిదా సమాచారాన్ని కమిటీ సభ్యులు గమనించాలని, తదుపరి సమావేశం నిర్వహణ తేదీని ఖరారు చేసిన తరువాత తెలియజేస్తామని చెప్పారు.

## ఆజాద్ ఆలోచనా విధానం అనుసరణీయం

ములకలపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :
ప్రతిఒక్కరూ విద్యాప్రాముఖ్యతను గుర్తించి ఉన్నత చదువుల్లో రాణించాలని ప్రముఖ రచయిత ఎండీ.ఉస్మాన్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాధపురంలో దేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. మౌలానా ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, విద్యావేత్త, రాజకీయవేత్త, తత్వవేత్త, కవి, రచయిత, సంపాదకుడు అన్నింటికీ మించి ఆయన ఆధునిక భారత విద్యానిర్మాత అని కొనియాడారు. నైతిక విలువలతో కూడిన ఆధునిక విద్యకు ఆద్యుడు ఆజాద్ అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం మౌలానా అనుమానమైన కృషిచేసారని ప్రశంసించారు. ప్రధానంగా యువతరం ఆజాద్ ఆలోచనలను పునికిపుచ్చుకుని చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. జబ్బార్, వసీం, షబ్బీర్, సమీ, జునైద్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పూసుగూడెం హెచ్ఎంను తక్షణమే సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ములకలపల్లి, నవంబర్ 11ప్రభాతవార్త:
మండల పరిధిలోని పూసుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించే హెచ్ఎంను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చీమకుర్తి అజిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న బెనర్జీ అనే బాలుడు అయ్యప్పమాల ధరించి పాఠశాలకు వస్తే పాఠశాలలోకి రావడానికి నిరాకరించిన హెచ్ఎంను తక్షణమే సస్పెండ్ చేయాలని, పాఠశాల ఆవరణలో మతపరమైన చర్చలు, మతాల మధ్య చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. హెచ్ఎంపై చర్యలు తీసుకోనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కార్యదర్శి నిర్లక్ష్య సమాధానం

-బెదిరింపుల దోరణిపై చర్యలు తీసుకోవాలి
-లోపాల్ని ఎత్తిచూపితే దాడులు చేస్తారా
-పాలకవర్గంలో తలదూరుస్తున్న వారిపై ఫిర్యాదు
-జిల్లా పంచాయతీ అధికారికి వినతి



*రఘునాథపాలెం, నవంబర్ 11 (ప్రభాతవార్త):* బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తూ పంచాయతీలో జరుగుతున్న సమావేశాల సందర్భంగా ప్రశ్నిస్తే కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జె.హరిప్రసాద్‌కు శుక్రవారం లిఖితపూర్వకంగా మెమోరాండం సమర్పించిన సారాంశ వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం కామంచికల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ విధులు నిర్వహిస్తున్నారు. ఆమె తరుపును కుమారుడు శ్రీనివాసరావు పాలకవర్గంలో తలదూరుస్తూ సమావేశం హాలు నుండి బయటకు వస్తుండగా తన అనుచరులతో చుట్టు ముట్టి బెదిరింపు దోరణలకు పాల్పడ్డ అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. నేనే సర్పంచు తాను ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టాలని వార్డు మెంబర్లపై తన అనుచరులతో దాడి చేశారని పేర్కొన్నారు. పంచాయతీ పాలనా లోపాలను అడిగిన పాపానికి కార్యదర్శి సమాధానం చెప్పకుండా సర్పంచ్ కుమారున్ని అడగాలని ఈ విషయంలో అతను తలదూర్చడం వల్ల కార్యదర్శి రాంబాబు వ్యవహార శైలి అంతుపట్టడం లేదని వివరించారు. పంచాయతీలో సమావేశాలు జరుగుతున్న సమయాల్లో తాను చెప్పినట్లు తీర్మానాలు చేయాలని, ప్రధానంగా వీధి దీపాలు, త్రాగునీటి సమస్యలపై అడిగిన పాపానికి ప్రతిఘటించి తిరిగి పాత తీర్మానాలపై కూడా సంతకాలు చేయాలని శ్రీనివాసరావు బెదిరించిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. పాలకవర్గ సమావేశంలో సమావేశానికి రావటమే కాకుండా బెదిరించడం ఏమిటని, దీనికి సర్పంచు కుమారుడికి కార్యదర్శి రాంబాబు వంత పలకటం పాలకవర్గ సభ్యులకు భంగం కలిగిస్తూ కులాల పేరుతో దూషించి గందరగోళం సృష్టిస్తున్న వారిరువురిపై విచారించి న్యాయం చేయాలని విన్నవించారు.

## ప్రియదర్శిని నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలు

*ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 11, ప్రభాతవార్త :* ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ తరుపున శుక్రవారం వేడుకలు నిర్వహించారు. అబ్దుల్ కలాం ఆజాద్ ప్రత్యేకతను, నేటి విద్యా విధానాలపై విద్యార్థులు ఉపన్యాసాలిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ వంకాయలపాటి రామారావు విద్యార్థులనుద్దేశించి నేటి విద్యా విధానాలపై అవగాహన ఆజాద్ విద్యా విధానాన్ని ఎలా మార్పు తెచ్చారు. స్త్రీల చదువుకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆజాద్ గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా॥ కాటేపల్లి నవీన్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ రామారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విల్సన్ కల్చరల్స్ ఇన్‌చార్జీ శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోదకాలు కిట్ల పంపిణీ

*జూలూరుపాడు, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* ఫైలేరియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన కిట్లను ఎంపీపీ లావుడ్యా సోనీ, డాక్టర్ శ్రీధర్‌లు పంపిణీ చేశారు. మండలంలోని మొత్తం 35 మందికి వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్ఎస్ రాధిక, ఏఎన్ఎంలు, ఆశాలు, కృష్ణ, జానకీరాంలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

-రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
-రవిశేఖర్ వర్మ

*పినపాక (ప్రభాతవార్త):* మండల పరిధిలోని గోపాలరావు పేటలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక సహకార సంఘం అధ్యక్షులు రవి శేఖరన వర్మ ఆధ్వర్యంలో ఎంపీపీ గుమ్మడి గాంధి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా ఉంటు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారు అని అందులో భాగంగా రైతులు పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర ఇస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతుల ఖాతాలో నగదు జమ చేయడమే కాకుండా దళారుల నుంచి కాపాడుతున్నారన్నారు.

**-కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు రవిశేఖర్ వర్మ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులు చేతుల పాలు కాకుండా గిట్టుబాటు ధర అందిస్తూ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలోకే నగదు జమ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ శ్రీనివాసులు, ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ సత్యం, తోగ్గూడెం ఉపసర్పంచ్ బుస్సి శ్రీను, పినపాక పంచాయతీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, సంఘ పాలకమండలి సభ్యులు గునిగంటి సమ్మయ్య, కటకం గణేష్, బ్రాంచ్ మేనేజర్ నందన్‌కుమార్, మోనటరింగ్ ఆఫీసర్ రమేష్, రైతులు, సంఘ సీఈఒ కొంపల్లి సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.



# వద్దిరాజుకు సేవా సమితి సంఘీభావం

-అభిమానాన్ని చాటుకున్న ఉపేందర్
-చాతిపై టాటూ పచ్చబొట్టు
-ఈడీ,ఐటీ దాడుల్ని ఎదుర్కొంటాం
-అభిమానుల ఆత్మీయ సమావేశం



*రఘునాథపాలెం, నవంబర్ 11 (ప్రభాతవార్త):* రాజ్యసభ సభ్యులు వద్దిరాజ రవిచంద్ర వ్యాపారాలపై ఈడీ,ఐటీ దాడుల్ని సమర్థవంతంగా ఎదుర్కొంటామని, చాతిపై టాటూ పచ్చబొట్టుతో రవన్న సేవా సమితి సంఘీభావం ప్రకటించింది. శుక్రవారం జరిగిన సమావేశంలో దాడులను నిరసిస్తూ ఆయనకు సంఘీభావం తెలిపిన అనంతరం అభిమానుల ఆత్మీయ సమావేశంలో పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా తన అభిమాని ఖమ్మం జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన ఉపేందర్ చాతిపై రవిచంద్ర టాటూ వేయించుకొని ఆయనపై తనకున్న అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు.పచ్చబొట్టు తీరుపై స్పందించిన రవిచంద్ర మాట్లాడుతూ తనకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు చరవాణి,స్వయంగా వచ్చి ధైర్యంగా ఉండమని మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. దాడులు జరిగిన నేపథ్యంలో సమితి సభ్యులు పొల్సాంచ రాజేష్, గొరిశెట్టి వినోద్, జిల్లపల్లి ఉపేందర్, గుమ్మడెల్లి హరీష్, మద్దెల భానుప్రతాప్, గుమ్మడెల్లి ప్రశాంత్,సాయి, అరుణ్ నాయక్, జువ్వల టింకు రవిచంద్రను కలిసి పరామర్శించారు. ఈడీ,ఐటీ దాడులకు తెలంగాణ సమాజం భయపడబోదని, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తాము రవి వెంట ఉంటామని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా రెండు దశాబ్దాలుగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది పేదలకు చేదోడు,వాదోడుగా దేవాలయాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న రవిచంద్రను టార్గెట్ చేసి ఈడీ,ఐటీ ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేయటం దుర్మార్గ చర్య అని ఖండించారు.

## బీసీ సంక్షేమశాఖలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 11 - (ప్రభాతవార్త):* జిల్లా బీసీ సంక్షేమశాఖలో అవినీతి జరిగిందని, దీనిపై కలెక్టర్ నేతృత్వంలో విచారణ కమిటీ వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమశాఖలో టెండర్లు ఆహ్వానించకుండా కోడిగుడ్లు, చికెన్ కొనుగోలు చేస్తున్నారని, తప్పుడు పద్దతిలో బిల్లు క్లెయిమ్స్ చేస్తున్నారని, చేతి కొనుగోళ్లలో అవినీతి జరిగిందని, హాస్టళ్లలో విద్యార్థులు లేకపోయినా తప్పుడు హాజరు చూపుతున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం శాఖా లెక్కల ప్రకారం విద్యార్థుల సంఖ్య ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ విద్యార్థులు మొత్తం కలిపి 1800 పైగా ఉన్నారని, కానీ ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించిన క్రమంలో విద్యార్థుల సంఖ్య కేవలం 900గా ఉందని, రెట్టింపు హాజరు చూపి వార్డెన్లు, డీడీ మిలాఖత్ అయి బిల్లులు, సోప్ మనీ, విద్యార్థుల నోట్ బుక్స్, టవల్స్, బ్లాంకెట్స్, స్టేషనరీ దారి మళ్లించారని అన్నారు. వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోడు భూమి సర్వేలో రగడ

-ఇరువర్గాల మధ్య తోపులాట
-ఆగిపోయిన సర్వే



*పినపాక (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు సమస్య శాశ్వత పరిష్కారం కోసం కమిటీలు ఏర్పాటు చేయగా ఆ సర్వేలు అధికారులకు తలనొప్పిగా మారాయి. మండలంలో నిర్వహిస్తున్న పోడు భూమి సర్వేలో భాగంగా శుక్రవారం వివాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ... మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీలోని భ్రమరాచపల్లి, పెంటన్నగూడెం, గ్రామాల ప్రజల మధ్య పోడు భూమి విషయంలో గత కొంతకాలంగా వివాదం నెలకొంది. ఇట్టి భూమి విషయమై అటవీశాఖ అధికారులు 60 ఎకరాల భూమి సర్వేకు వెళ్లగా ఇరు గ్రామాల ప్రజల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ భూమి మాదంటే మాది అని ఇరువర్గాల వారు గొడవకు దిగడంతో పరిస్థితి విషమించడంతో సమాచారం అందుకున్న ఏడూళ్ళ బయ్యారం పోలీసులు రంగా ప్రవేశం చేసి ఇరువర్గాలను అదుపు చేశారు. అనంతరం సర్వే చేయడానికి వచ్చిన అధికారులు సర్వే అపి వెళ్ళిపోయారు. ఉన్నత అధికారులు ఈ భూమి విషయమై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఏదైమైనా పోడుభూముల సర్వే ప్రభుత్వ అధికారులకు తలనొప్పిగా మారింది.

# శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత



*విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 11 ప్రభాతవార్త:* నేటి విద్యార్థులు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌లో గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియడ్ పాఠశాలలో నాసా స్పేస్ సెంటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులకు శుక్రవారం నాసా కిట్స్‌ను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పుస్తక పఠనానికే అలవాటు కాకుండా నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ముత్తోజు రాంబాబు, శ్రీ చైతన్య విద్య సంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్‌శర్మ, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, కెవిఆర్, రాజశేఖర్‌రెడ్డి, నాగప్రమీణ, సుధాకరప్రెడ్డి, నవీన్, జగదీష్, రమేష్, చేతన్ మాధుర్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో పింక్స్ అండ్ బ్లూస్ డే వేడుకలు

*విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 11 ప్రభాతవార్త:*



ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీలో గల రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో శుక్రవారం పింక్స్, బ్లూస్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ కె.నీలిమ పిల్లలకు రంగులను గూర్చి జాతీయ పుష్పం కమలం, పింక్ రంగులో, జాతీయ పక్షి నెమలి బ్లూ రంగులో ఉంటాయని, అలాగే కొన్ని రకాల పక్షులు, సముద్రంలో ప్రవహించే నీరు బ్లూ రండులో ఉంతో అందంగా కనిపిస్తయని రంగుల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆకాశం బ్లూ రంగులో ఎంతో అందంగా కనిపిస్తుందని, ఈ రంగులు మనసుకు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయని తెలిపారు. చిన్న పిల్లలు పింక్, బ్లూ రంగు దుస్తులతో, పింక్, బ్లూ రంగు బెలూనన్సతో, బొమ్మలతో ఆకర్షణీయంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యం కె.నీలిమ, ఆర్‌వి నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ మొగల్ అన్వర్‌బేగ్, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పొంగులేటి

*ఖమ్మం రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:*



టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కాచిరాజుగూడెం, ఎంపివిపాలెం, ఆరెకోడుతండా, ఆరెకోడు, ముత్తగూడెం, చిన్నతండా, సాయిగణేష్ నగర్, దానవాయిగూడెం, బారుగూడెం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఓదార్చారు. అదే విధంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ గోడ పత్రిక ఆవిష్కరణ

*కార్పొరేషన్, నవంబర్ 10 ప్రభాతవార్త:* పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ 22వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని శుక్రవారం ఉమెన్స్ కళాశాల ఆవరణలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆరు క్రాంతి మాట్లాడుతూ డిసెంబర్ 1,2,3 తేదీలలో నిజామాబాద్‌లో జరిగే పీడీఎస్‌యూ 22 మహాసభలను విజయవంతం చేయాలని కళాశాల ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించారు. 48 ఏండ్లుగా విద్యార్థుల న్యాయమైన హక్కుల డిమాండ్ల సాధన కోసం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. 1200 మంది విద్యార్థుల అమరవీరుల త్యాగాలకు విరుద్ధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. మతోన్మాద ప్రభుత్వ ఆర్ఎస్ఎస్ గుండాల చేతిలో ఎమెర్జెన్సీ కారు చీకట్లలో ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, శ్రీలత, మధుసూదన్‌రాజు యాదవ్, రంగవల్లి మారోజు, చేరాలు వీరారెడ్డి, రమణయ్య, పాంబయ్య, వీరన్న, కోలా శంకర్ బగి పిడికిలి జెండా కోసం నెత్తుటిని దారపోశారన్నారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్‌యు మౌనిక, మానస చైతన్య, శ్రావణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.



## మౌలానా అబ్దుల్ కలాం అజాద్‌కు నివాళులర్పించిన కార్పొరేటర్

*కార్పొరేషన్, నవంబర్ 11 ప్రభాతవార్త:*



మౌలానా అబ్దుల్ కలాం అజాద్ 134వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారంఖమ్మంలోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ మక్బూల్ మౌలానా అబ్దుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి అజాద్ చేసిన సేవలను ఆయన కొనియడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన తరగతుల్ని ఆదుకోవాలి

**-ఎనిమిదేండ్లుగా నోచుకొని రుణాలు**

**-ఉపకార వేతనాలు తక్షణమే పెంచాలి**

**-సొంత భవన నిర్మాణాలు నిర్మించాలి**

**-జిల్లా అధ్యక్షులు రామమూర్తి**



*స్తంభాద్రి, నవంబర్ 11 ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల్ని ఆదుకొని సానుకూల నిర్ణయాన్ని ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే పెంచాలని కోరారు. శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీల పట్ల వివక్షతను విడనాడి గత ఎనిమిదేండ్లుగా చెల్లింపులకు నోచుకోని రుణాలను తక్షణమే విడుదల చేసి నేరుగా బ్యాంకుల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన పేదలకు చెల్లించాలన్నారు. 2015వ సంవత్సరం నుండి నేటి వరకు బీసీ రుణాలు చెల్లించకుండా ప్రభుత్వం మోసగిస్తోందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి ఆదుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ విద్యార్థులకు, ఇంజనీరింగ్, పీజీ, ఇంటర్, డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు ప్రభుత్వం విడుదల చేయాల్సిన బకాయిలు ఇంత వరకు ఇవ్వటం లేదని పేర్కొన్నారు. ఈ బకాయిలు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో పేరుకుపోయి ఉన్నాయని, బీసీ విద్యార్థులకు కాలేజీ ఫీజు ఎంత ఉంటే అంత మొత్తం ప్రభుత్వమే మంజూరు చేయాలన్నారు. అలాగే ముస్లిం మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ వారికి ఇస్తున్న విధంగా బీసీ విద్యార్థులకు కూడా కళాశాలల పూర్తి ఫీజులు విడుదల చేయాలన్నారు. బీసీ హాస్టళ్ళకు సొంత భవనాలు నిర్మించి పెండింగ్ రుణాలు మంజూరు కొరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య దృష్టికి తీసుకువెళ్తామన్నారు. పెండింగ్ ధరఖాస్తులందరికి కూడా బీసీ రుణాలు కేటాయించి యువతీ యువకులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆఫీస్ ఇంచార్జ్ పోతగాని రమణకుమార్, నగర అధ్యక్షులు పడిశబోయిన రమేష్, రాష్ట్ర యూత్ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి, జిల్లా యూత్ ప్రెసిడెంట్ జక్కుల ప్రకాష్, విద్యార్థి సంఘం నాయకులు డి. వెంకటేష్, బి.సతీష్, డి.జయంతి పాల్గొన్నారు.

## రేపు వన సమారాధనకు తరలిరండి

*రఘునాథపాలెం, నవంబర్ 11 ప్రభాతవార్త:* అఖిల భారత యాదవ మహాసభ పిలుపును పురస్కరించుకొని ఆదివారం నిర్వహించ తలపెట్టిన వన సమారాధనకు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడితోటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్తీక మాస ఈ వన భోజనాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వన భోజనాల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఐక్యమత్యమే మహాబలంతో కృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో కుటుంబ సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.




## ఆశ్రమ స్కూల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*



మణుగూరు పట్టణంలో ఆశ్రమ స్కూల్స్ అండ్ హాస్టల్స్ లో పని చేసే డైలీవేజ్ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 14 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నరు. శుక్రవారం దీక్షా శిభిరాన్ని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసుదన్‌రెడ్డి సందర్శించి తమ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జే యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్ధికంగా ఎదగాలి

### -మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు సునీత

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ సౌజన్యంతో వృత్తి విద్యా శిక్షణ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ పొందిన 99 మంది మహిళలు, యువతులకు శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు సునీత పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో రకాల వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని, మహిళలు తాము నేర్చుకున్న కోర్సులకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, శివకుమార్, చందు ప్రకాశ్, అనిత, సింగు శ్రీనివాస్, నరేష్, షాకీరా సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేపీయూజీమైన్‌లో కోల్ ప్రొడక్షన్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్ నందు కోల్ ప్రొడక్షన్ పనులు ప్రారంభం కావడంతో శుక్రవారం మైన్ ఉద్యోగులు, అధికారులు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మైన్ ఆవరణంలో మొక్కలు నాటారు. అందరూ ఆనందంతో స్వీట్లు పంచుకున్నారు. ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, కాంట్రాక్టర్ సీవీ రెడ్డి, అధికారులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మధుబాబు, నబీ, నరేష్, టీబీజీకేఎస్ నాయకులు కాపా శివాజీ, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -మణుగూరు పట్టణ టీఆర్ఎస్ పార్టీ సమావేశంలో అడపా, కందుల

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్11:*

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పినపాక నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావు, మణుగూరు పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు అన్నారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లాలి అని అన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి బొలిశెట్టి నవీన్, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కత్తి రాము, తాల్లపల్లి యాదగిరి గౌడ్, ఎడ్ల శ్రీను, మేముల లక్ష్మయ్య, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, గణేష్, బాబుజానీ, రమణ, విక్రమ్, దర్శనాల శ్రీను, ఉద్దండు, సీహెచ్ భవానీ, చంద్రకళ పాల్గొన్నారు.

## చెరువులలో పెంపకానికి చేపపిల్లలు

*అశ్వాపురం,నవంబర్11,ప్రభాతవార్త.*



మత్స్యశాఖ ఆధ్వర్యంలో చెరువులలో పెంపకానికి అందజేసిన 60వేల చేపపిల్లలనుశుక్రవారం మిట్టగూడెం పంచాయితీలోని తీగలచెరువులో 24వేలు,తురుములగూడెం పంచాయితీలోని చింతలచెరువులో 36వేలు వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం చేతులమీదుగా నీటిలో వదిలారు.మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన మొండికుంట పంచాయితీలోని తుమ్మలచెరువులో 87లక్షల చేపపిల్లలు,43లక్షల రొయ్యపిల్లలను సర్పంచ్ మర్రి మల్లారెడ్డి చేతులమీదుగా నీటిలో వదిలారు. మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,మిట్టగూడెం సర్పంచ్ పర్శిక రాజమ్మ,తురుములగూడెం సర్పంచ్ ఇస్లావత్ కమల,మొండికుంట రైతులు పాటి మన్మధరెడ్డి,పగడాల రాంరెడ్డి, మత్స్యశాఖ ఎడి బానోత్ వీరన్న,పల్స్ అఫీసర్ కోటేశ్వరరావు, సిబ్బంది, మత్స్యకార సొసైటీ కార్యదర్శి కుర్రం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో పల్టీ ఘటనలో ఐదుగురుకు తీవ్రగాయాలు

*పినపాక ప్రభాతవార్త:*

మండలం పరిధిలోని ఐలాపురం వద్ద ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారి ఐలాపురం వద్ద జానంపేట నుండి మణుగూరుకు వెళ్తున్న ప్రయాణికుల ఆటోకి మేక అడ్డంగా రావడంతో ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఐదుగురుకి తీవ్రగాయాలయ్యాయి. క్షతగ్రాతులను స్థానికులు పినపాక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు వైద్యం అందించి తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కు 108 వాహనంలో తరలించారు. బాధితులు మద్దులగూడెం గ్రామానికి చెందినవారు ప్రమాదంలో సరిత అనే మహిళకు చెయ్యి విరివిగా, నాగచైతన్య అనే 5వ తరగతి చదువుతున్న బాలుడికి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఏడూళ్ళ బయ్యారం పోలీసులు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని విచారణ జరుపుతున్నారు.

## బీజీ కొత్తూరులో ఆయుర్వేద మెడికల్ క్యాంపు

*అశ్వాపురం,నవంబర్11,ప్రభాతవార్త.*



మొండికుంట గ్రామపంచాయితీలోని భీమునిగుండం కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఆయుర్వేద వైద్యులు గుమ్మడి అరుణ నిర్వహించిన ఆయుర్వేద మెడికల్ క్యాంపును సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రారంభించారు.క్యాంపులో గ్రామంలో వివిధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,వార్డుసభ్యులు కొల్లు ఉప్పల్‌రెడ్డి, తెల్లం లక్ష్మీశాంత, అంగన్‌వాడీ టీచర్ శైలజ,ఆశావర్కర్ సరస్వతి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి 25కిలోల బియ్యం వితరణ

*అశ్వాపురం,నవంబర్11,ప్రభాతవార్త.*



మణుగూరు నివాసి కర్రి ధర్మారావు సోదరి మోహిని పుట్టినరోజు, జాతీయ విద్యాదినోత్సవం సందర్భంగా శుక్రవారం మంచికంటినగర్‌లోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు,పండ్లు పంపిణీచేసి, ఆశ్రమానికి 25కిలోల బియ్యం అందజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మీరాహుస్సేన్, మురళి,ఆశ్రమ నిర్వాహకురాలు షెహనాజ్ బేగం మహరాజ్, వృద్ధులు పాల్గొన్నారు.

## నాసిరకం పురుగు మందులు విక్రయిస్తే చర్యలు

### -జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు

*మణుగూరు క్రైమ్,నవంబర్ 10 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని (ఫెర్టిలైజర్స్ )ఎరువులు,పురుగుమందులు,విత్తనాలు అమ్మే దుకాణాలలో జిల్లా వ్యవసాయాధికారి డిఏవో అభిమన్యుడు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రైతులకు నాసిరకం పురుగు మందులు,ఎరువులు విక్రయిస్తే పురుగుల మందుల చట్టం,ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల దుకాణంలోని మందులను,విత్తనాలను పరిశీలించారు. రైతులకు ఎరువులు,విత్తనాలు విక్రయిస్తే రశీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. అనంతరం స్టాక్,రిజిష్టర్‌ను పరిశీలించారు. వ్యవసాయాధికారి తనిఖీల సమాచారంతో మణుగూరు పట్టణంలోని కొంత మంది ఎరువులు, విత్తనాల దుకాణాల యాజమాన్యం షాపులను ముందుగానే బంద్ చేసుకున్నారు.



## జిన్నెలగూడెంలో సిసి రోడ్డు ప్రారంభం

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలోని జిన్నెలగూడెం గ్రామంలో శుక్రవారం ఎంపీపీ మంజు భార్గవి, జడ్పిటిసి హనుమంతరావు సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్యే రేగా కాంతారావు నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. భద్రాద్రి జిల్లా అభివృద్ధి రేగా కాంతారావుతోనే సాధ్యమని,. భద్రాద్రి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, నాయకులు సందీప్, నరేష్, సమ్మయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా యూనియన్ బ్యాంక్ 105వ వార్షికోత్సవం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** యూనియన్ బ్యాంకు 105 ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలను ఇల్లెందు బ్యాంకులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ బ్యాంక్ ఫౌండర్ ఖాన్ బహదూర్ హాజీ అబ్దుల్ సాహెబ్ బహదూర్, యూనియన్ బ్యాంక్ ఫైడర్ సేతు సీతారం పోద్దార్, ఆధ్ర బ్యాంక్ ఫైండర్ బోగరాజు పట్టాభి సీతారామయ్య కలసి ఉన్న చిత్రపటానికి బ్యాక్ మేనేజర్ లక్ష్మణ్ బ్యాంకు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బ్యాంక్ 105వ ఫౌండేషన్ వార్షికోత్సవ కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ సీనియర్ మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ 48 సంవత్సరాలుగా ఇల్లెందు యూనియన్ బ్యాంకు ఖాతాధారుల నుంచి మంచి అభిమానాన్ని చురగొన్నదని ఇల్లెందు బ్యాంకు రూ.6కోట్ల లాభాలతో ముందుకు సాగుతుందని అన్నారు. నిరుపేదలకు కేంద్ర పథకాలు, రైతులకు ప్రత్యేక కిసాన్ క్రెడిట్ రుణాలు, బంగారంపై కేవలం 63పైసల వడ్డీ వంటి స్కీంలతో ఖాతాదారుల ఆదరాభిమానాలను చురగొంటుందని అన్నారు. బ్యాంకుసేవలో ముఖ్యంగా నిరుపేదలకు కేంద్ర ప్రనభుత్వ పథకాలు అమల్లో ఉన్నాయని వాటిలో ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన,ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ రుణాలు, అగ్రి వ్యవసాయదారులకు ఫామ్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు, ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్‌ను సైతం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. వాహన, ఎడ్యుకేషన్, గృహ, ముద్ర, స్వయం సహాయకరుణాలను సైతం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు బ్రాంచిని లాభాల బాటలో నడిపిస్తున్న ఖాతాదారులందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు.

# మునుగోడులో నైతిక విజయం భాజపాదే



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికల్లో నైతిక విజయం భాజపాదేనని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇంఛార్జీ రాకేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇల్లెందులోని భాజపా కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ఈడీ సోదాలకు భాజపా ప్రభుత్వానికి ఎటువంటి సంబందం లేదన్నారు. కేవలం భాజపాను అబాసుపాలు చేసేందుకు మాత్రమే తెరాస తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో భాజపాకు పెరుగుతున్న ప్రజాధరణను చూసి తెరాస తట్టుకోలేక పోతుందని అందుకు నిదర్శనమే మునుగోడు ఎన్నికలన్నారు. భాజపాకు గత ఎన్నికల్లో పోలిస్తే 100శాతం ఓట్లు పెరిగాయని స్పష్టం చేశారు. కేవలం డబ్బు, మద్యం, బెదిరింపులతోనే గెలిచారే తప్ప తెరాస మీద ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తు విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలను డబ్బుతో కొన్నంత మాత్రాన భాజపా ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందని అసలు భాజపాకు ఎమ్మెల్యేలను కొనాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో భాజపా రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెరాస పాలనతో ప్రజలు విసుపోయారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న మోదీ పర్యటనను అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రలు మానుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాలగాని గోపి, నాళ్ల సోమసుందర్, నాగరాజు, శివకుమార్, ధన్‌రాజ్, సందీప్, దాహుల్, రజత్ కుమార్, సునీత, జమునా, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు పనుల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు జేకే ఉపరితలగని బొగ్గు నుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి అడ్డుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన జేఏసీ సమావేశంలో సిపిఐ, ఏఐటీయూసీ, తెరాస, తెబొగకాసం, పిసిఎం, సిఐటీ యూ, కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ, బీఎం ఎస్, తెదేపా, ఇఫ్టూ చంద్రన్న, రాయల, న్యూడెమోక్రసీ, వైఎస్సార్సీపి, ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేకే ఓసీ విస్తరణలో బాగంగా బొగ్గు తీసే పనులు పూర్తి స్థాయిలో ప్రయివేటుకు అప్పచెప్పడం సరైందికాదని అన్నారు. ఇల్లెదు ఏరియా సుమారు 134 సంవత్సరాల చరిత్ర ఉందని ప్రయివేటీకరణ చేసే కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదని వాపోయారు. ప్రయివేటీకరన చేస్తే ప్రస్తుతం ఉన్న కార్మికుల భవిష్యత్తు అగమ్యగోచరంఆ మారుతుందని తెలిపారు. కార్మికులపై ఆధారపడి ఉన్న వ్యాపార స్తులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు లేకపోలేవన్నారు. ఏరియా మనుగడకోసం ప్రణాళికలను రూపొందించి ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్దం కావాలని జేఏసీ ఆధ్వర్యంలో చేయబోయే ఆందోళనలకు వ్యాపారులు, ఇల్లెందు ప్రజలు సైతం భాగస్వామ్యులు కాలవాలని అన్నారు. ఈ సమావేశంలో కె.సారయ్య, మేకల శంకర్, ఎస్.ఏ.నభి, అన్వర్, నాయిని సైదులు, ముద్రగడ వంశీ, యాకయ్య, తుపాకుల నాగేశ్వర్‌ఱావు, దేవరకొండ శంకర్, మల్లెల వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్, సారంగపాని, బోసు, వెంకటనారాయణ, రాజు, వెంకటేశ్వర్లు, కృష్ణ, పివి కృష్ణారావు, ఉడుత ఐలయ్య, నర్సయ్య, వళి తదితరులు పాల్గొన్నారు.

# 13న లేబర్‌కోడ్‌ల రద్దుకు ఛలో రాష్ట్రపతి భవన్



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మికుల 44 చట్టాలను రద్దుచేసి 4లేబర్ కోడ్‌లుగా తేవడాన్ని వ్యతిరేకిస్తూ నవంబర్ 13వ తేదీన ఛలో రాష్ట్రపతి భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి ఎండి.రాసుద్దీన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక సీహెచ్‌పీ రైల్వేగేట్ వద్ద ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఛలో రాష్ట్ర పతిభవన్ కార్యక్రమంలో బాగంగా సంఘటిత, అసంఘటిరంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటకీరణ పేరుతో కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెల్లకుండా చూడాలని, బొగ్గు బావుల అమ్మకాన్ని మానుకోవాలని, అన్ని సంస్థలలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా భాజపా ఇచ్చిన హామీ ప్రకారం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని తదితర డిమాండ్లపై ఛలో దిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా నాయకులు బి.రాంసింగ్, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కొండపల్లి శ్రీనివాస్, కాంతారావు, శివ, మహేందర్, శ్రీనివాస్, రాములు, సాయి, ఇతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్త లింగాల 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులను శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తున్న దృష్ట్యా కొత్త లింగాల టౌన్ ఫీడర్, పాత లింగాల ఫీడర్, పండితాపురం పీడర్, గోవింద్రాల ఫీడర్‌లలో ఉన్న గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.






# మామకన్ను సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**గుండాల, నవంబరు 11 ప్రభాతవార్త :** మామకన్ను సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు ఎఈ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు ఉన్న కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ తెలిపారు. మామకనున్న సబ్‌స్టేషన్ పరిధిలోని కాచనపల్లి గ్రామం నుండి పడుగోని గూడెం ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదార్లు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# గురుకులంలో మైనారిటీ దినోత్సవ వేడుకలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మైనారిటీ గురుకుల పాఠశాలలో మైనారిటీ దినోత్సవ వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా మైనారిటీ గురుకుల పాఠశాలలో బెస్ట్ ఉద్యోగి అవార్డుకు ఎంపికైన ఎండి.నజీముద్దీన్‌ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** టేకులపల్లి మండలంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ హెచ్.దేవా తెలిపారు. 33/11 కేవీ టేకులపల్లి, 33/11 కేవీ బోడు, 33/11 కేవీ కోయగూడెం, 33/11 కేవీ బొమ్మనపల్లి విద్యుత్తు ఉప కేంద్రాల్లో మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు టేకులపల్లి మండలంలో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మహాత్మా జ్యోతీరావుపూలే హాస్టల్లో వైద్యశిబిరం



**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** టేకులపల్లిలోని మహాత్మా జ్యోతీరావుపూలే బీసీ బాలుర గురుకులంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో 27 మంది పిల్లలకు చిరు వ్యాధులకు చికిత్స అందించారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ముఖ్యంగా చర్మ సంబంధిత అంటు వ్యాధులపై వయస్సుతో పాటు హార్మోన్ల ప్రభావం చేత శరీరంలో, మానసిక ఆలోచనావిధంలో వచ్చే వార్పులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా టీనేజ్ వయస్సులో క్రమశిక్షణతో ఉండి చదువు, ఆటలపై దృష్టి పెట్టడం వల్ల జీవితంలో చక్కగా రాణిస్తారని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వార్డెన్, స్టాఫ్ నర్స్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా మైనార్టీ దినోత్సవ వేడుకలు





**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురష్కరించుకొని అశ్వారావుపేటలో గల మైనార్టీ పాఠశాల, కళాశాలలో మైనార్టీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినిలచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన తదితర ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా స్తానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జె వెంకన్నలు పాల్గొన్నారు. కాగా మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అబుల్ కలామ్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వివిధ పోటీలలో విజయం సాదించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్స్ సంగీత, సారా, ఎంపిటిసిలు జయభారతి, వేముల భారతి, సర్పంచ్ అట్టం రమ్య, ఉద్యమ నాయకులు ముబారక్‌బాబ, పాఠశాల, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వాసవీ దేవాలయంలో కార్తీక సమారాధన

## 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం కార్తీక అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో అమ్మవారికి పురోహితుల ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మండలపల్లికి చెందిన భక్తుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంను నిర్వహించారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధి లో కార్తీక సమారాధన కార్యక్రమం నిర్వహించగా పలువురు తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## డైలీవేజ్ వర్కర్ల ఆరోగ్యస్థితిని పరీక్షిస్తున్న ఆరోగ్య సిబ్బంది



**దమ్మపేట రూరల్ ,నవంబర్ 11 ప్రభాతవార్త :** గత 13 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కొరకు చేస్తున్న నిరసన దీక్షలో బాగంగా శుక్రవారం ఆరోగ్య సిబ్బంది పరిక్షలు జరిపారు. రోజురోజుకి వర్కర్ల యొక్క మానసిక పరిస్థితి ఆందోళనగా మారడంతో నీరసిస్తున్న పరిస్థితి కనబడుతుంది. ఈ క్రమంలోనే పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ఎదురుగా చేస్తున్న దినసరి వర్కర్ల ఆరోగ్య పరిస్థితిని పరిక్షించి తగిన మందులు అందించారు. త్వరితగతిన డైలీ వేజ్ వర్కర్ల సమస్యల పై ఉన్నతాధికారులు , ప్రభుత్వం స్పందించాలని లేని పక్షంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరిగినా దానికి పూర్తిగా భాద్యత వహించాల్సి ఉంటుందని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. తమకు ఎటువంటి పార్టీలతో గానీ, కార్మిక యూనియన్ లతో గానీ సంబంధాలు లేవని, అన్ని పార్టీలు, వర్కింగ్ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, కులసంఘాలు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. నేరుగానే తమయొక్క డిమాండ్ల కోసం నిరసన వ్యక్తం చేస్తున్నామని మండల డైలీవేజ్ వర్కర్ల సంఘ నాయకులు బి. వెంకన్న తెలిపారు. కార్యక్రమంలో అప్పారావు, సుందర్, రామలక్ష్మి, లక్ష్మీదేవి, గోవిందమ్మ, వీరస్వామి, భద్రయ్య, మంగమ్మ, చంద్రం , ఈశ్వరి తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ నిర్మాణాలకు భూమిపూజ



**అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త:** ఎంపిపి నిధుల ద్వారా మూడు పంచాయతీలకు మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంబించడం జరిగింది. అశ్వారావుపేటతో పాటు మండలంలోని నారంవారిగూడెం కాలనీ, తిరుమలకుంట పంచాయతీలో దాదాపు రూ.12లక్షల నిధులతో మంజూరైన డ్రైనేజీలను ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అట్టం రమ్య, సున్నం రామలక్ష్మి, నారం రాద, ఎంపిటిసిలు నండ్రు జయభారతి, గోపిన లక్ష్మికాంతం, నాగలక్ష్మి, ఉప సర్పంచ్‌లు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**దమ్మపేట, నవంబర్ 11 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మౌలానా జయంతిని భారత ప్రభుత్వం దేశ విద్య దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పాఠశాలలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మౌలానా ఆజాద్ గొప్పతనాన్ని, చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కృష్ణారావు, బి హరిత, వి రజని, బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:** అశ్వారావుపేట మండలంలో నేడు అనగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మడలంలోని గల 33/11కెవి అశ్వారావుపేట, బి గంగారం, వినాయకపురం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో సబ్‌స్టేషన్‌లలో మరమ్మత్తులు నిర్వహిస్తున్న దృశ్యం ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## తిరుపతి బస్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోండి



**దమ్మపేట, నవంబర్ 11 ప్రభాతవార్త:** సత్తుపల్లి ఆర్‌టిసి డిపో ఆధ్వర్యంలో దమ్మపేట నుండి పెద్ద తిరుపతి వెళ్ళేందుకు గాను ఏర్పాటు చేసిన బస్ సర్వీస్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు కోరారు. శుక్రవారం దమ్మపేటలో సత్తుపల్లి ఆర్‌టిసి డిపో ద్వారా ఏర్పాటు చేసిన తిరుపతి బస్సు, అన్నవరం, పంచారామాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. పెద్దతిరుపతికి ప్రతీరోజు మద్యాహ్న 2గంటల సమయంలో మందలపల్లి నుండి సూపర్‌లగ్జరీ బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దలకు రూ.930, పిల్లలకు రూ.500లుగా ధర నిర్ణయించారన్నారు. వారం రోజుల ముందుగా రిజర్వేషన్ టికెట్ బుక్‌చేసుకున్న వారికి రూ.300లు అదనంగా చెల్లించి దర్శనం టికెట్ కూడా తీసుకోవచ్చన్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా అన్నవరంకు ప్రత్యేక బస్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డు సభ్యులు చిన్నంశెట్టి యుగంధర్, ఆర్‌టిసి సిబ్బంది కెవిరావు, కిన్నెర, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పసర మందులను వాడొద్దు



**దమ్మపేట రూరల్ ,నవంబర్ 11 ప్రభాతవార్త :** మారుమూల గిరిజన అటవీప్రాంతంలో నివసిస్తున్న పూసుకుంట లో శుక్రవారం దమ్మపేట జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరావు ఆరోగ్య శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం రోగులకు, గర్భిణీ స్త్రీలకు మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ భద్రాచలం ఐటిడిఏ వారి సౌజన్యంతో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరాన్ని రోగులు ఉపయోగగించుకోవాలన్నారు. అదే విధంగా మూడనమ్మకాలతో పసర మందులు వాడటం, క్షుద్రపూజలు, ఆకు పసరలు వంటి అనాగరిక వైధ్యాలకు దూరంగా ఉండాలని గిరిజనులకు సూచించారు. అభివృద్ధి చెందుతున్న కాలంతో పాటుగా పల్లె గ్రామాల గిరిజనులు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అందుకోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ వాటిని ఉపయోగించుకునే సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో యంపిపి సోయం ప్రసాద్, పూసుకుంట సర్పంచ్ మడివి నాగమణి, యంపిటిసి సోడెం మహాలక్ష్మి, ఏయంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, టిఆర్‌యస్ నాయకులు సోడెం గంగరాజు, ఏయన్‌యం లు, ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు నిత్యావసరాలు పంపిణీ



**దమ్మపేట, నవంబర్ 11 ప్రభాతవార్త:** దమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఫైలేరియా వ్యాధిగ్రస్థులకు శుక్రవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాధురి ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు బకెట్, మగ్, టవల్, సోప్‌లను అంజదేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధురి మాట్లాడుతూ వారికి పలు ఆరోగ్య సూచనలు, సలహాలు అందజేశారు. ఈ

# మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

## -కార్పోరేట్ స్థాయికి దీటుగా గురుకులాలు





*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 11*

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని కార్పోరేట్ స్తాయి విద్యనందించేందుకు ప్రబుత్వం కృషి చేస్తుందని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండల పరిదిలోని అప్పాయిగూడెం పంచాయతీ పరిధిలోగల మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన మైనార్టీ వెల్ఫేర్ డేకు ఆయన ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ మైనార్టీ వర్గాలకు అనేక రాయితీలు కల్పిస్తూ ప్రబుత్వం ఇతోధికంగా సహకారం అందిస్తుందన్నారు. తెలంగాణలో ప్రారంభంలో 70 మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసిన ప్రభుత్వం నేడు 204 పాఠశాలలు ఏర్పాటుచేసి మైనార్టీల విద్యకు ప్రాదాన్యత అందిస్తుందన్నారు. కార్పోరేట్‌స్థాయిలో విద్యనందించే క్రమంలో ప్రభుత్వం మౌలిక వసతులను సమకూరుస్తుందని తెలిపారు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రబుత్వం సమాన ప్రాతినిధ్యం అందజేస్తుందన్నారు. నేటి సమాజంలో ప్రాంతీయ భాషలతో పాటు అన్ని రకాల భాషలు వచ్చినవారికే అవకాశాలు వర్తిస్తున్నాయని ప్రతి ఒక్కరు కనీసం కొన్ని భాషలైనా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మైనార్టీ వర్గాల్లో ప్రదానంగా పదో తరగతి వరకు విద్యను అబ్యసించిన తరువాత బాలికలు చదువును మద్యలోనే ఆపివేస్తున్నారని దీనిని నియంత్రించే క్రమంలో ప్రభుత్వం ఇంటర్‌తోపాటు ఇతర కోర్సులను అందుబాటులోకి తెచ్చిందన్నారు. విద్యపై ఆసక్తి ఉన్న వారు విదేశాలలో సైతం చదువుకునే క్రమంలో విద్యాబుణాలను కూడా ప్రబుత్వం అందజేస్తుందని చెప్పారు మైనార్టీలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజున మైనార్టీడే గా జరుపుకోవడం సంతోషకరమన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర అరుణ, జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, అడ్డగోడ అయిలయ్య, దిశ కమిటి సబ్యులు బానోతు కుమార్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మండల మైనార్టీ సెల్ అద్యక్షులు షేక్ మజీద్‌పాషా, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, ఎంపిటిసి పెద్దబోయిన ఉమాశంకర్, మండల తెరాస అద్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మండల తెరాస బిసి సంఘ అద్యక్షులు పిల్లివెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, ఇమ్మడి తిరుపతిరావు, అడపా పుల్లారావు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రూప, ఉమారాణి, రాణి, స్వప్న, ఆశ, ప్రవీణకుమారి, లావణ్య, తబుసం హీనా, నాగమణి, మీరాజ్, దుర్గా, స్వాతి, అయూష, వాణి, సావిత్రీ, రేణుక, సుభద్ర పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

*వైరా,నవంబర్11,ప్రభాతవార్త:*



విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో, పేద, మధ్యతరగతి, అట్టడుగు వర్గాల విద్యార్థులకు విద్యను అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాయని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆరోపించారు.ా సంఘం వైరా, కొణిజర్ల మండల మహాసభల్లో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉంచుతూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం పత్రికా ప్రకటనలు, ఉపన్యాసాలకు మినహా ఆచరణలో శూన్యంగా ఉందని ఆరోపించారు. నేటికి ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీసం వాళ్ళకు వస్తువులు కల్పించడంలో కాని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టలను గాని భర్తీ చేసే పరిస్థితి లేనటువుంటి దుస్థితి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి ఆకుల కిరణ్, జిల్లా నాయకులు శశి, లక్ష్మణ్, నాయకులు వాసు, శివ, ప్రశాంత్, రేడా హుస్సేన్, గోపి, నాగ, ఉమేష్, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపూడి ఆత్మీయ సమ్మేళనం



*వైరా,నవంబర్11,ప్రభాతవార్త:*

రాయపూడి సింబల్ ఆఫ్ యూనిటీ వైరా బిసి కాలనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఉప సర్పంచ్ రాయపూడి శ్రీను కుమార్తె ప్రియాకం వివాహం సందర్భంగా రాయపూడి వారి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 18 జిల్లాల నుంచి రాయపూడి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. వారిలో డబ్ల్యూహెచ్‌వో సభ్యుడు ప్రొఫెసర్ డాక్టర్ రాయపూడి రాజేష్ మాట్లాడుతూ ది సింబల్ ఆఫ్ యూనిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో మరికొన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, రైతువేదిక కన్వీనర్ మిట్టపల్లి నాగి, కట్ల రంగారావు, కర్లపాడు సర్పంచ్ రాయపూడి మల్లయ్య, రాయపూడి శ్రీను, రాయపూడి రాజు, రాయపూడి ప్రసాద్, వరపర్ల బాబురావు, రాయపూడి రాజేష్, రాయపూడి పవన్, రాయపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

*వైరా,నవంబర్11,ప్రభాతవార్త:*



వైరా లయన్స్ క్లబ్, వైరా గ్రేట్ విజన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్, దివ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా బిటెక్ చదువుతున్న ఉమర్ విద్యార్థికి ధాతల ద్వారా రూ.75వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, మైక్రో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, కెవి.సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, వెంకటేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి, ఏపూరి రాజారావు, నూకల శ్రీనివాసరావు, యనమద్ది శ్రీను, గజ్జల కృష్ణమూర్తి, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 11*

గర్భిణీ స్త్రీలు వైద్య సలహాలకు అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సీలాల్, అంగన్వాడీ సూపర్వైజర్ కె పుష్పావతి అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ గొల్లగూడెం-1 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్బంగా గర్బిణీలకు పసుపు, కుంకుమ, గాజులు. పండ్లు అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రబుత్వం చిన్నారులకు పౌష్టికాహారం సమకూర్చటంతోపాటు గర్భిణీ స్త్రీల పరిరక్షణ చేపట్టిందన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో పుట్టినరోజు వేడుకలు, అక్షరాభ్యాసం,శ్రీమంతాలతోపాటు వారు తీసుకోవాల్సిన వైద్య పరీక్షలను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాంబాయి, అరుణ,నాగలక్ష్మీ, రాధమ్మ, ఆశ, అంజమ్మ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరిన్ని నిధులు



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 11*

ఏజెన్సీ ప్రాంతాలలో అంతర రహదారులు, లింక్ రహదారులకు సంబందించి పలు నిదులతో నిర్మాణాలు చేపడుతున్నామని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. పాటిమిదగుంపు పంచాయతీలో ఎంపి నిదుల నుండి మంజూరైన రూ. 5లక్షల వ్యయంతో సిసి రహదారి పనులను శుక్రవారం ప్రారంభించారు. ఎంపిపి మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు నిదుల నుండి ఈ రహదారి మంజూరి అయనట్లు చెప్పారు. పంచాయతీలకు మౌలిక వసతులు కల్పించే క్రమంలో ప్రదానంగా అంతర రహదారులకు సిసి ఏర్పాటు, డ్రైనేజి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో పాటిమీద గుంపు సర్పంచ్ శంకర్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్ వార్డు సబ్యులు రాము, వర్క్ ఇన్సపెక్టర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదవ వన సమారాధనకు రండి



*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

యాదవ వన సమారాధన కార్యక్రమంలో యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ నెల 13న ఖమ్మం చెరుకూరి గార్డెన్స్‌లో జరిగే యాదవ వనసమారాధన కార్యక్రమం విజయవంతం కోరుతూ శుక్రవారం ప్రచార నిర్వహించారు. మాజీ మంత్రి కృష్ణయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, యువజన అధ్యక్షుడు రమేష్ యాదవ్, జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని మల్లిబాబు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంట్రాల మల్లయ్య, ముత్తిబోయిన రామ్మూర్తి, ఎర్రగడ్డ రామచంద్రయ్య, అల్లిక బక్కయ్య, మేకల మల్లికార్జున్, చింతల పెద్ద వెంకయ్య, అరిపిన్ని అశోక్, మహేష్‌బాబు, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## సర్వయ్యకు నివాళులు

*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

పండితాపురం గ్రామానికి చెందిన ప్రజాపంథా పార్టీ సీనియర్ నాయకులు శీలపాక సర్వయ్యకు పార్టీ నేతలు శుక్రవారం నివాళులర్పించారు. అనారోగ్యంతో మృతి చెందిన సర్వయ్య భౌతిక కాయంపై డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గికృష్ణ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎస్వీ రాకేష్,మండల నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, చల్లా రాజు, సరికొండ కృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## క్వింటా పత్తికి రూ.15వేలు గిట్టుబాటు ధర కల్పించాలి

*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండంలో తామరపురుగు, నల్లిసోకడం వల్ల మిర్చి పంటకు జరిగే నష్టాన్ని నివారించేందుకు తగు చర్యలు చేపట్టి నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) డివిజన్ సహాయ కార్యదర్శి వడ్డే వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పండితాపురం గ్రామంలో శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ అధికారులు స్పందించి తామర పురుగు వల్ల మిర్చి రైతుకు పంటకు జరిగే నష్టాన్ని నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలని, నష్టపోయిన మిర్చి రైతుకు ఎకరానికి రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని, పత్తి, మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కలిగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు చల్లా రాజు, నాయకులు సరికొండ కృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీను ఆదరించండి- ప్రయాణం చేయండి

**సత్తుపల్లి డిపో మేనేజర్ యు.**

**రాజ్యలక్ష్మి**

<u>*పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*</u>

దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్ళుగా సురక్షిత సేవలు అందిస్తూ మీ మనసులు గెలుచుకున్న ఆర్టిసిను ఆదరించాలని సత్తుపల్లి ఆర్టిసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామపంచాయితీలో సర్పంచ్ కనగాల జయలక్ష్మి ఆధ్వర్యంలో కనగాల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ప్రజల వద్దకు ఆర్టిసి అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గంగదేవిపాడు గ్రామానికి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆమె తెలిపారు. ఆర్టిసి సంస్థ ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తుందని, ఉచిత్ బస్‌పాస్‌లు 1 నుండి 10వ తరగతి చదివే బాలికలు 18 సంవత్సరాల్లోపు వారికి, 1 నుండి 7వ తరగతి





వరకు చదివే బాలురు 12 సంవత్సరాల్లోపు వారికి, దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు, వీటితో పాటు డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా సురక్షిత ప్రయాణం కొరకు ఆర్టీసి బస్సులలో ప్రయాణం చేయాలని కోరారు. సత్తుపల్లి నుండి తిరుపతికి ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. వారం రోజులు ముందుగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్న వారికి రూ. 300/-లు అదనంగా చెల్లిస్తే దర్శనం టికెట్లు కూడా అందించనున్నట్లు తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఆదివారం రాత్రి గం. 9.00లకు సత్తుపల్లి నుండి అన్నవరంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. పంచారామాలకు కూడా ప్రతి ఆదివారం రాత్రి గం. 9.00లకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తీగల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి కనగాల సురేష్, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

<u>*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 11*</u>

ఈనెల 12న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కుర్నవల్లి ఫీడర్ మరమ్మత్తులు దృష్ట్యా కుర్నవల్లి,మిట్టపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కుర్నవల్లి, ముద్దనూరు, రంగాపురం, కలకొడిమ, బస్వాపురం, కేశవాపురం, పుణ్యపురం, రామానుజవరం, పినపాక, లక్ష్మీపురం, మిట్టపల్లి నూతనకల్, వెంగన్నపేట, మల్సూరుతండా, రంగం బంజర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కుర్నవల్లి సెక్షన్ ఎఇ పి సుందర్‌కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి టిఎస్ఎన్‌పిడిఎల్ డిపార్ట్‌మెంటు వారికి సహకరించాలని కోరారు

తల్లాడ పీడర్‌లో ...తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇఇ రాజేష్ తెలిపారు. దీని వల తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

## రాయితీపై ఆయిల్‌ఫామ్ మొక్కలు

**-మండల వ్యవసాయాధికారి ఎం.డి. తాజుద్దీన్**

<u>*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 11*</u>



మండల పరిధిలోని రైతులకు ఆయుల ఫామ్ సాగు విస్తరణలో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలను, డ్రిప్ రాయితీపై ఉద్యానవనశాఖ ద్వారా అందజేస్తున్నామని మండల వ్యవసాయ అదికారి ఎం.డి. తాజుద్దీన్ తెలిపారు. దీనిలో బాగంగా ఆయుల్ ఫామ్ మొక్కలకు గాను రూ. 173 ప్రభుత్వం చెల్లించగా రైతు వాటా క్రింద రూ. 20 చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు ఎకరానికి 57 మొక్కలు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సాగు నిర్వహణ ఖర్చులు రూ. 2100లు నాలుగు సంవత్సరాలు పాటు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అంతరపంట సాగు చేసుకున్న రైతులకు కూడా ఇది వర్తిస్తుందన్నారు దీనితోపాటు డ్రిప్‌కోసం ఎస్‌సి,ఎస్‌టి రైతులకు 100 శాతం, ఇతర చిన్న,సన్నకారు రైతులకు 90శాతం, ఇతర రైతులకు 80శాతం సబ్సిడి ద్వారా పొందవచ్చన్నారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా దరఖాస్తులను వ్యవసాయ విస్తరణాధికారికి లేదా మండల వ్యవసాయ అధికారికి లేదా అయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆపీసర్‌కు గాని అందించాలని తెలిపారు.

## మండలంలో పొంగులేటి పరామర్శలు

<u>*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 11*</u>



మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తల్లాడ, అన్నారుగూడెం, పినపాక, మిట్టపల్లి గ్రామాలలో పలువురి న్ని పరామర్శించి ఆశీర్వదించారు. వివాహాలు చేసుకున్న వారిని ఆశీర్వదించి, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. నారాయణపురంలో పొట్టేటి జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మట్టా దయానంద్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు,పాసంగులపాటి లక్ష్మీనారాయణ, గణేశుల రవి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, యాకూబ్‌పాషా, మీర్జామైబు, మాగంటి కృష్ణ పాల్గొన్నారు.

## గాయత్రిదేవి ఎన్నిక పట్ల హర్షం

<u>*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*</u>



అంతర్జాతీయ వాసవి క్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలుగా గాయత్రిదేవి ఎన్నిక కావడం పట్ల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి రేగూరి హనుమంతరావు, జిల్లా గవర్నర్ యర్రం సుజాత, వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ గవర్నర్ రేగూరి వాసవి, రీజియన్ చైర్‌పర్సన్ తెల్లాకుల జయశ్రీ, స్రైంతు సంతోషం ఆఫీసర్ దోసపాటి చంద్రశేఖర్‌తో పాటు పలువురు వాసవి క్లబ్ ప్రతినిధులు శుక్రవారం తమ హర్షం ప్రకటించారు. వాసవి క్లబ్ ద్వారా గాయత్రిదేవి చేసిన సేవలు, పొందిన అవార్డుల వలననే ఈ స్ధాయికి ఎదిగారని వారు చెప్పారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలుగా గాయత్రిదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర స్ధాయి పురస్కారానికి

### వార్త జర్నలిస్ట్ రమేష్ ఎంపిక

### 20న హైదారాబాద్‌లో ప్రదానం

<u>*కామేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*</u>



తెలంగాణ రాష్ట్ర స్ధాయి పురస్కారానికి కామేపల్లి వార్త జర్నలిస్ట్ చిలుముల రమేష్ ఎంపికైయ్యారు.రాష్ట్ర రాజధానిలో ఈ నెల 20న నిర్వహించ నున్న కార్యక్రమంలో రమేష్‌కు ‍ురస్కారంను ప్రధానం చేయనున్నారు. వివరాల్లోకి వెళితే...రైతు నేస్తం 18వ,వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని పలువురికి పురస్కారాలను శుక్రవారం ప్రకటించారు.ముప్పవరపు ఫౌండేషన్‌తో కలిసి ప్రముఖ వ్యవసాయశాస్త్రవేత్త డాక్టర్ ఐవి సుబ్బారావు పేరిట వ్యవసాయం, అనుబంధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, విస్తరణ, వ్యవసాయ పాత్రికేయ విభాగాల్లో రైతు నేస్తం పురస్కారాలను ప్రధానం చేయనుంది.ఈ నెల 20న ఉదయం 11గంటలకు శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని స్వర్ణ భారత్ ట్రస్టులో మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయకుడు చేతుల మీదగా అందచేస్తామని రైతు నేస్తం ఎడిటర్ యడ్లవల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.జర్నలిజం విభాగంలో రమేష్‌ను పురస్కారానికి ఎంపికయ్యారు. రమేష్‌కు రాష్ట్ర స్ధాయిలో పురస్కారం లభించడం పట్ల రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.కృషికి గుర్తింపుగా అవార్డు లభించడం హర్షణీయమన్నారు. అవార్డుకు ఎంపికైన రమేష్‌ను పలువురు అభినందించి సేవలను కొనియాడారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

<u>*చుంచుపల్లి, నవంబర్ 11 - ప్రభాతవార్త:*</u>

చుంచులప్లి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీరాం తెలిపారు. విద్యానగర్2, చుంచుపల్లి తండా, నందాతండా, హౌసింగ్ బోర్డు, రాందాస్‌తండా, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

## పడిపూజలో పాల్గొన్న పొంగులేటి



<u>*కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త*</u>

కల్లూరు పట్టణంలో, మండల పరిధిలోని కప్పలబంధం గ్రామాల్లో శుక్రవారం జరిగిన అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమాల్లో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అయ్యప్పస్వాములతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు స్వామి, కల్లూరు మండల టీఆర్ఎస్ నాయకులు, అయ్యప్పస్వామి భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్య. కార్మిక సం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



<u>*పెనుబల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*</u>

డిసెంబర్ 5న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బహిరంగ సభకు లక్ష మందితో ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్థసారథిపురంలో జరిగిన సభలో మాట్లాడుతూ ఉపాధి హామి పనికి భద్రత కల్పించాలని, రోజుకూలి రూ. 600లు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలని, సమాన పనికి సమాన వేతనం కావాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని తదితర డిమాండ్లతో డిసెంబర్ 5న సాగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరాం చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తానని, ప్రతి సంవత్సరం 80 లక్షల మందిని నిరుద్యోగులుగా చేసి వారి జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చెమట విశ్వనాథం ,కుంజా రాములు, జొన్నలగడ్డ రమణయ్య, నరసమ్మ, విజయకుమారి, సున్నం నాగేశ్వరావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## హోమిమో వైద్యశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



<u>*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 11*</u>

నూతనకల్లు గ్రామంలో తల్లాడ హోమియా వైద్యాదికారి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో శుక్రవారం హోమిమో వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసారు. ఈ శిబిరాన్ని సర్ప ంచ్ తూము శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హోమియో డాక్టర్లు రోగులకు సంబందించిన మోకాళ్ల నొప్పి, గ్యాస్, కడుపు ఉబ్బరం , స్త్రీలకు సంబందించిన ఆరోగ్య ఇబ్బందులకు హోమిమో మందులను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ దీపిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాదా ్యయులు వడ్డే వెంకటేశ్వరరావు, ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఎస్‌కె ఎజాజ్, పారామెడికల్‌సిబ్బంది

# అభివృద్ధి,సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: కందాళ

*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*
రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపలి ్లలోని మండల పరిషత్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 20 మంది లబ్దిదారులకు గాను రూ.5లక్షల 75వేలు చెక్కులను ఆయన అందచేసారు. అలాగే, స్దానిక స్త్రీశక్తి భవనం నందు ఉచితంగా చేపపిల్లలను ఆయన పంపిణీ చేసారు. అనంతరం ఇటీవల నేలకొండపలి ్లలో మృతి చెందిన మన్నె అనసూర్యమ్మ, శీలం వెంకటేశ్వర్లు మృతులను పురస్కరించుకుని ఆయా కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటంల వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, శుక్రవారం మండ్రాజుపల్లి గ్రామంలో మృతి చెందిన ఎర్రవు అనంతయ్య పార్దివదేహనికి పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పూలమాల వేసి నివాళులు





అర్పించారు. ఆతర్వాత ఇటీవల మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో మృతి చెందిన వజ్జా రోశమ్మ మృతిని పురస్కరించుకుని మృతురాలు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, పైనంపలి ్ల, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, స్దానిక వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహరావు, కుండా శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, గడ్డం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరిలో విత్తనం వెదజల్లే పద్దతి మేలైనది



*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*
వరి పంటలో ఖర్చు తగ్గించుకునేందకు రైతులు నేరుగా విత్తనం వెదజల్లే పద్దతి ఎంతో మేలైనదని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. శుక్రవారం క్షేత్రదినోత్సవంలో భాగంగా చెన్నారం గ్రామ రెవెన్యూ పరిదిలోని రైతు ఆళ్ళగడప రాఘవులుకు చెందిన వ్యవసాయ క్షేత్రం ప్రదర్శనను ఆయన జరిపారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ వరిలో నేరుగా విత్తనం వెదజల్లే పద్దతి ఎంతో ముఖ్యమైనదని ఆయన చెప్పారు. ఈ పద్దతిలో ఎకరానికి తక్కువ విత్తనం మోతాదు 8 నుంచి 10కేజీలు సరిపోతుందని ఆయన అన్నారు. అలాగే, నారుమడి పెంచడం, సాధారణ పద్దతిలో నాటు వేయడం వంటి ఖరు ్చలు పూర్తిగా నివారించ వచ్చునని ఆయన చెప్పారు. ఈ పద్దతిలో ఎకరానికి రూ.6వేలు నుంచి రూ.8వేలు వరకు ఆదా చేయవచ్చునని ఆయన చెప్పారు. ఈ పద్దతికి వానాకాలం, యాసంగి కాలం అనువైనదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చైర్మన్ నంబూరి శాంత, వైస్‌చైర్మన్ కొత్తా రామిరెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల వ్యవసాయ అధికారి ఎస్వికే నారాయణరావు, రైతుబంధు కన్వీనర్‌లు కోదాటి శ్రీనివాసరావు, నెల్లూరి వెంకటరత్నం, చింతనిప్పు సైదులు, ఏఇవో ఉదయ్‌కిరణ్, రైతులు సూరపసనేని రామకృష్ణ, రాధాకృష్ణ,నెల్లూరి భద్రయ్య, మంకెన వెంకటేశ్వరరావు, నెల్లూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం, నేలకొండపలి ్లలోని వివిద ఎరువుల దుకాణాలను కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర తనిఖీలు చేసారు. ఎరువుల దుకాణం యజమానులకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల వ్యవసాయ అధికారి ఎస్వికే నారాయణరావు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ఆర్దికంగా ఎదగడమే కేసీఆర్ లక్ష్యం: కందాళ

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఆర్దికంగా ఎదగడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంజూరైన కళ్యాణలక్ష్మీ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ కార్యక్రమానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై కళ్యాణలక్ష్మీ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో నిరుపేదలు ఆర్దికంగా



ఎదగడమే ఆయన లక్ష్యమని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్దిక అభివృద్దికి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు అందించిన చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కళ్యాణలక్ష్మీ 20చెక్కులను లబ్దిదారులకు అందించగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పలు గ్రామాల్లో వివిధ కారణాలతో చికిత్స పొందిన సుమారు 18మంది బాధ్యులకు రూ. 5,80,000లు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, జడ్పీటీసీ బెల్లం శ్రీను, మండల రైతు బంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జల్లేపల్లి ఉపసర్పంచ్ భాషబోయిన వీరన్న, సర్పంచులు దేవరం దేవేందర్‌రెడ్డి, కొండబాల వెంకటేశ్వర్లు, వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, మట్ట కరుణశ్రీ, కృష్ణారావు, గంట నిర్మల, కృష్ణ, ఇస్లావత్ అచ్చమ్మ, చంద్రనాయక్, డిప్యూటీ తహాశీల్దార్ నర్సింహారావు, ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, రెవిన్యూ ఇన్సిపెక్టర్ లహారి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్కరణల రూపశిల్పి మౌలాన అబ్దుల్‌కలాం

*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*
స్వతంత్ర భారతదేశంలో ఆధునిక విద్యా సంస్కరణలు చేసిన గొప్ప రూపశిల్పి భారతరత్న మౌలానా అబ్దుల్‌కలాం అని నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. జాతీయ విద్యా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లిలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్, రాజనీతిశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్‌కలాం జయంతిని నిర్వహించారు. ఈ సందర్బంగా మౌలానా అబ్దుల్‌కలాం చిత్రపటం వద్ద కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, అధ్యాపకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.ఎం.రఫీ, అధ్యాపకులు కోటమ్మ,



మాధవి, అనిత, శ్రీనివాస్, ఆర్.వెంకట్రాజం, కోటేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్దే ధ్యేయం



*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*
రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత వెల్లడించారు. శుక్రవారం నేలకొండపలి ్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కెట్ కమిటి పాలకవర్గం సమావేశం చైర్మన్ నంబూరి శాంత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత నెలల ఆదాయ, వ్యయాలను సభ్యులకు వివరించారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ది కోసం తీసుకోవలసిన అంశాల పై పాలకవర్గం చర్చించారు. ఈ సందర్బంగా పలు నిర్ణయాలు, తీర్మానాలు చేసారు. ఈ కార్యక్రమంలో స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొత్తా రామిరెడ్డి, మార్కెట్ కమిటి సెక్రటరీ డి.శ్రీనివాసరావు, కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నాచేపలి ్ల పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సభ్యులు జి.నాగేశ్వరరావు, ఎస్.మస్తాన్, జి.లక్ష్మయ్య, డి.నర్సింహరావు, బి.బాసు, పి.గోపయ్య, ఎస్.లక్షారెడ్డి, డి.శ్రీనివాసరావు, బి.వీరారెడ్డి, పి.సెల్వరాజు, బి.రామశేషయ్య, ఎన్.సంధీప్, మార్కెట్ కమిటి సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే బిజేపి ధ్యేయం

*నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త:*
రైతు సంక్షేమమే బిజేపి పార్టీ ధ్యేయమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపలి ్ల నందు విలేకరులతో రవికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నో అభివృద్ది కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రామగుండంలో ఫర్టిలైజర్ కెమికల్ కర్మాగారంను ప్రధాన మంత్రి నరేంద్రమోడి జాతికి అంకితం చేయనున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ రైతులకు భారీ సబ్సిడీతో యూరియా అందుబాటులోకి రానున్నదని ఆయన చెప్పారు. రామగుండంలో వివిద అభివృద్ది కార్యక్రమాలో పాల్గొని ప్రసంగించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి సందేశాన్ని చూసేందుకు గాను పాలేరులోని బివిరెడ్డి ఫంక్షన్‌హాల్ నందు లైవ్‌స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని బిజేపి శ్రేణులు, ప్రజలు తిలకించి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

*తిరుమలాయపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త :*
ప్రజల సౌకర్యార్ధం ఏరానపటు చేస్తుననన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని యూనిటీ ఆఫన మాల మండల అధ్యక్షులు గుజ్జా రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉదయం 10గంటలకు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిభిరంలో ఖమ్మం నుండి స్త్రీ వైద్య నిపుణులు కె స్వర్ణకుమారి, గుండె, షుగర్ వ్యాధి నిపుణులు జి కిరణ్‌కుమార్, మానసిక వైద్య నిపుణులు వి శివకృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజలను పరీక్షించిన అనంతరం అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. యూనిటీ ఆఫ్ మాల సేవా సంస్థ ఆద్వర్యంలో చేపట్టబోయే ఈ శిబిరానినన మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

*ముదిగొండ,నవంబర్ 11, ప్రభాతవార్త :*
ముదిగొండ పరిధిలో శనివారం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఎందుకనగా 2వ శనివారం లైన్స్ మెయింటెన్స్ రిపేర్లు జరుగుతున్నందున పారిశ్రామిక ప్రాంతంలో, మొదిగొండ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతీ దరఖాస్తులను నిశిత పరిశీలన చేయాలి

**- రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి సత్యవతి రాథోడ్**



కొత్తగూడెం, నవంబర్ 11 - (ప్రభాతవార్త): పోడు సర్వే ప్రక్రియకు వచ్చిన ప్రతీ ధరఖాస్తును నిశిత పరిశీలన చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. పోడు సర్వే ప్రక్రియ, గ్రామ సభలు నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి సీఎస్ సోమేష్‌కుమార్, పీసీసీఎఫ్ శోభ, గిరిజన సంక్షేమశాఖా కమిషనర్ క్రిస్టినా జడ్ చోంగ్తూలతో కలిపి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, అటవీ, ఐటీడీఏ పీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే పూర్తి అయిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని, ఈ నెల 20వ తేదీన పోడు భూముల సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, నూతనంగా అడవులు ఆక్రమణలు, అన్యాక్రాంతం కాకుండా పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అడవుల పరిరక్షణపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, కాకుండా పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అడవుల పరిరక్షణపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, ఐటీడీఏ పీవో గౌతం, జిల్లా అటవీ అధికారి రంజిత్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాల బాలికల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

**-రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 మంది హాజరుకానున్నారు**

**-క్రీడా పోటీలను ప్రారంభించనున్న మంత్రులు పువ్వాడ, సత్యవతిరాథోడ్**



భద్రాచలం (ప్రభాతవార్త): భద్రాచలం గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రాంగణంలో శనివారం నుంచి నాలుగు రోజులపాటు ఆరవ రాష్ట్రస్థాయి గిరిజన గురుకుల గేమ్స్, స్పోర్ట్స్ మీట్ 2022 జరగనుంది. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నికాయిట్, హాకీ, చెస్, ఫుట్‌బాల్, బాల్ బాడ్మింటన్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, పరుగు పందెం తదితర అంశాల్లో క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ క్రీడా పోటీలకు జోన్ 1 నుంచి ఆదిలాబాద్, మెదక్, జోన్ 2 నుంచి కరీంనగర్, జయశంకర్, భూపాలపల్లి, జోన్ 3 నుంచి ఖమ్మం, నల్గొండ, జోన్ 4 నుంచి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల నుంచి 1200 మంది బాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న బాలికలకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం కోర్టులను సిద్ధం చేశారు. మైదానం చుట్టూ షామియానాలను ఏర్పాటు చేశారు. అక్టోబర్ నెలలో ఇక్కడ జోనల్ క్రీడలు జరగగా, మళ్లీ రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణ బాధ్యతలు కూడా భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలకు అప్పగించడం జరిగింది. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ హైదరాబాద్ ఉన్నతాధికారులు ఆదేశం మేరకు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గౌతమ్ పోట్రూ సలహాలు సూచనలతో క్రీడల్లో పాల్గొనే బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి(ఆర్సి ఓ) డేవిడ్‌రాజ్ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. శుక్రవారం తుది ఏర్పాట్లను ఆర్సి ఓ పరిశీలించారు. కాగా ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ వేడుకకు రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆర్సి ఓ డేవిడ్ రాజ్ వెల్లడించారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నవంబర్ 12, 13, 14, 15వ తేదీల్లో జరగనున్నాయి.

# రాముని సన్నిధిలో కిసాన్‌మోర్చా శిక్షణ శిబిరం విజయవంతం

**- కిసాన్ మోర్చా కార్యకర్తలకు దిశానిర్దేశ్యం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి**

**- శిబిరాన్ని ప్రారంభించిన జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి**



భద్రాచలం (ప్రభాతవార్త): భద్రాచలంలో స్థానిక రాఘవ నిలయంలో కిసాన్‌మోర్చా శిక్షణ శిబిరాలు గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరంకి భద్రాద్రి వేదిక అయినది. తెలంగాణ వ్యాప్తంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. భద్రాద్రి ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పాటు తెలంగాణకు తొలి వాకిలిగా ఉన్న భద్రాద్రిలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ప్రతినిధులు పూర్తి స్థాయిలో హాజరు కావడం పట్ల బీజేపీ శ్రేణులు సంతృప్తి వ్యక్తం చేసాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నేపధ్యంలో శిక్షణ శిబిరం విజయవంతం చేసేందుకు శ్రీధర్‌రెడ్డి కృషి చేసారు. శిబిరాన్ని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగిన శిబిరంలో పలు అంశాలపై వక్తలు మార్గదర్శనం చేసారు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయం దాని ఆవశ్యకత, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు, వ్యవసాయం రైతుల ముందున్న సవాళ్లు వాటి పరిష్కారంలో కిసాన్ మోర్చా పాత్ర, కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలు, కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాలు, కిసాన్ మోర్చా ఉద్యమ కార్యాచరణ, వ్యక్తిత్వ వికాసం, బీజేపీ చరిత్ర వికాసం, గో ఆధారిత వ్యవసాయం లాభాలు, మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎఫ్‌పీవోలు వాటి వలన రైతులకు కలిగే సామూహిక లాభాలపై వక్తలు ప్రతినిధులకు మార్గదర్శనం చేసారు. శిక్షణ శిబిరం నుండి లభించిన స్పూర్తి ద్వారా ఉత్సాహంతో కిసాన్ మోర్చా శ్రేణులు రైతు సమస్యల పరిష్కరించేదుకు పని చేసే అవకాశం లభించింది అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాచలం పట్టణ వాస్తవ్యులు సీ.హెచ్. వెంకటేశ్వర అవధాని, గాయత్రి దంపతులు (రిటైర్డ్ వేదపండితులు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం) రూ.1,16,000లను విరాళంగా దేవస్థాన అధికారులను అందజేశారు. శుక్రవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనం అనంతరం దేవస్థాన అధికారులకు ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :

భద్రాచలం పట్టణంలోని కుర్రాజులగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలో గల రాజుపేట కాలనీ, అల్లూరి సీతారాంరాజు కాలనీ, ఎమ్మెల్యే కాలనీ, జగదీష్ కాలనీ, భగవాన్‌దాస్ కాలనీలలో శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపువేయబతుందని విద్యుత్ శాఖ భద్రాచలం అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు కాలనీలలో విద్యుత్ విద్యుత్‌లైన్ల మరమ్మత్తులకై ఈ అంతరాయం ఏర్పడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# మట్టి మాఫియా జోరు

**-ఖాళీస్థలం కనిపిస్తే తవ్వకాలు షురూ**

**-ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు ఉండవ్..డ్రైవర్లకు లైసెన్సులు ఉండవ్**



మణుగూరు రూరల్,నవంబర్ 11 (ప్రభాతవార్త): మట్టి మాఫియా రోజురోజుకు పెచ్చుమీరుతోంది.ఖాళీస్థలం కనిపిస్తే తవ్వకాలు షురూ చేస్తోంది. ఏ జరుగుతుందో తెలిసేలోపే పదిహేను ,ఇరవై మీటర్ల మేర తవ్వకం జరిగిపోతోంది. నిత్యం మండలంలో ఏదో ఒక చోట అక్రమంగా మట్టి మాఫియా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తు న్నారు. మండలంలోని మట్టి మాఫియా చినరాయిగూడెం,కట్టుమల్లారం మణుగూరు పెద్ద చెరువు శివారు ప్రాంతాల్లోని మొరాన్ని తరలించడం అడ్డగా చేసుకుంది. ఏజెన్సీలో జేసిబిలతో మట్టి తోలకాలు జరపకూడదనే నిబంధనలు ఉన్నప్పటికి కొందరు అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కుతూ..ఈ తరహా దందాకు పాల్పడుతు న్నారు. మొరాన్ని జేసిబి సహాయంతో పెకలించి ట్రాక్టర్లలో తరలిస్తూ కాసుల పంట పండించుకుంటున్నారు. ట్రాక్టర్లు ఇవ్వడమై మైనర్లకు కాకుండా ట్రాక్టర్లకు కనీస ం నంబర్ ప్లేట్లు, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా ఇష్టానుసారంగా అక్రమంగా మట్టి దందాను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రకృతి ప్రసాదించిన ఇసుక,మట్టిని తరలి ంచే విషయంలో ఏలాంటి నిబంధనలు వీరికి వర్తించవా అన్నట్లు ఉందని సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మట్టిని తరలించాలంటే ప్రభుత్వ అధికారులైన,ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అధికారుల అనుమతి అవసరం కానీ ఈ మండలంలో మట్టి మాఫియాకు ఇవేమీ పట్టడం లేదు. అధికారులు స్పందించి నంబర్లు లేని అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను,జెసిబిని సీజ్ చేయాలని,మట్టి దందా కొనసాగిస్తున్న అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

